తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 19 అక్టోబర్ 2024 | పేజీలు : 20

### మూసీ నీళ్లతో స్నానం చేసేలా...

# తాగేలా బాగు చేస్తాం

- స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.2 లక్షలు ఇస్తున్నామన్న సీతక్క
- 172 స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.3.44 కోట్ల రుణాలు ఇస్తున్నట్లు వెల్లడి
- ఇందులో రూ.1.4 లక్షలు ఉచితంగా ఇస్తున్నామన్న మంత్రి



**హైదరాబాద్**

మూసీ నీళ్లతో స్నానం చేసేలా, తాగేలా తాము బాగు చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. మూసీ పరీవాహక స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చెక్కులను సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూసీ నది ప్రక్షాళనపై ప్రతిపక్షాల నుంచి వస్తోన్న విమర్శలపై స్పందించారు. మూసీ పరీవాహక స్వయం సహాయ సంఘాల మహిళలకు తాము చేయూతనిస్తున్నామన్నారు. 172 స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.3.44 కోట్ల రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. మనం - మిగతా 2లో

### తెలంగాణ ప్రభుత్వానికి గౌతమ్ అదానీ

# భారీ విరాళం



**హైదరాబాద్**

తెలంగాణలో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భారీ విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో అదానీ ఫౌండేషన్ తరపున శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని కలిసి 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి రూ.100 కోట్ల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ తదితరులు సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం కార్యాలయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రకటించింది. యువతలో నైపుణ్యం పెంచేలా రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ స్కిల్ యూనివర్సిటీలో 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణను ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ప్రతి ఏడాది లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా రానున్న - మిగతా 2లో




# యూనివర్సిటీలకు వీసీల నియామకం

- ఓయూ వైస్ ఛాన్సలర్‌గా కుమార్
- తొమ్మిది వర్సిటీలకు కొత్త వీసీల నియామకం
- పాలమూరు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్
- కాకతీయ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి
- తెలుగు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ యాదగిరి రావు నియామకం

తెలంగాణలోని తొమ్మిది యూనివర్సిటీలకు కొత్త వైస్ ఛాన్సలర్‌లను నియమిస్తూ తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు.

## మూసీ నీళ్లతో స్నానం చేసేలా... తాగేలా బాగు చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

జీవించే పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అందుకే మూసీ ప్రక్షాళన చేపట్టామన్నారు. మూసీ నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామన్నారు. మూసీ నిర్వాసితుల్లోని ఒక్కో మహిళకు రూ.2 లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో రూ.1.4 లక్షలు ఉచితంగా ఇస్తున్నామని, మిగతా మొత్తం నెలకు రూ.2 వేలు మూడేళ్ల పాటు చెల్లించాలన్నారు.

## యూనివర్సిటీలకు వీసీల నియామకం..

**హైదరాబాద్ :** తెలంగాణలోని 9 యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వీసీల నియామక దస్త్రంపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీగా వీసీగా కుమార్, కాకతీయ యూనివర్సిటీ వీసీగా ప్రతాప్ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్సిటీ వీసీగా యాదగిరి రావు, పాలమూరు యూనివర్సిటీ వీసీగా జీఎన్ శ్రీనివాస్, తెలుగు యూనివర్సిటీ వీసీగా నిత్యనందరావు, శాతవాహన యూనివర్సిటీ వీసీగా ఉమేశ్ కుమార్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వీసీగా అల్దాస్ జానయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీగా ప్రొఫెసర్ రాజిరెడ్డి నియామకం అయ్యారు.

## తెలంగాణ ప్రభుత్వానికి గౌతమ్ అదానీ భారీ విరాళం

-మొదటిపేజీ తరువాయి

కాలంలో ఈ యూనివర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగుతాయి.

**భవిష్యత్తులో కూడా..**

సమావేశం అనంతరం గౌతమ్ అదానీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చొరవతో రేవంత్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఈ క్రమంలో యువత భవిష్యత్తును రూపొందించడం మాత్రమే కాదు.. ప్రకాశవంతమైన, సంపన్నమైన భారతదేశం కోసం అనంతమైన సామర్థ్యాన్ని, రాబోయే తరాలను ఇక్కడ సృష్టించనున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు యువత సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మరింత మద్దతు ఇస్తామని అదానీ హామీ ఇచ్చారు.

**రాహుల్ స్పందిస్తారా**

అయితే గౌతమ్ అదానీ, రేవంత్‌రెడ్డి కలవడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఇరువురు నేతలు సమావేశమయ్యారు. గౌతమ్ అదానీ గ్రూప్ తెలంగాణలో రూ. 12,400 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఎంఓయూపై కూడా ప్రస్తావించారు. అయితే గతంలో రాహుల్ గాంధీ గౌతమ్ అదానీపై విమర్శలు చేశారు. కానీ ప్రస్తుతం మాత్రం తెలంగాణలో పెట్టుబడులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌతమ్ అదానీకి స్వాగతం పలకడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మరి ఈ విషయంలో రాహుల్ గాంధీ స్పందిస్తారా లేదా అనేది చూడాలి మరి.

# గుర్రాలతో తొక్కించిన నీచ సంస్కృతి నీ కాంగ్రెస్.. టీడీపీలది

## రేవంత్ రెడ్డిపై మండిపడ్డ హరీశ్‌రావు

**హైదరాబాద్ :** గతంలో ఇదే తెలంగాణ గడ్డపై గుర్రాలతో తొక్కించిన నీచ సంస్కృతి నీ కాంగ్రెస్ పార్టీది.. టీడీపీలది అని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఓట్లేసిన పాపానికి మీరు వాళ్లను ముంచిండ్రు.. గుర్రాలతో తొక్కించిండ్రు.. అని రేవంత్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు హరీశ్‌రావు. రేవంత్ రెడ్డి.. గుర్రాలతో తొక్కించిన సంస్కృతి నీ కాంగ్రెస్ పార్టీది, నువ్వు గతంలో ఉన్న తెలుగు దేశం పార్టీకి ఉంది తప్ప మాకు లేదు. ఆశా వర్కర్లను, అంగన్‌వాడీలను అసెంబ్లీ ముందు గుర్రాలతో తొక్కించి, వాటర్ క్యాన్లతో కొట్టించిన చరిత్ర నీ కాంగ్రెస్ పార్టీది. పెంచిన కరెంట్ బిల్లులను తగ్గించమని చెప్పితే గుర్రాలతో తొక్కించిన ఘనత గతంలో నువ్వున్న టీడీపీ పార్టీది. గుర్రాలతో తొక్కించే సంస్కృతి మాకు లేనే లేదని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

శత్రుదేశాల మీద దాడికి పోయినట్టు.. రేవంత్ రెడ్డి పేదల ఇంటిమీద దాడి చేస్తున్నాడు. నిర్మాణాత్మకమైన పనితో పని ప్రారంభం కావాలి.. కానీ విధ్వంసంతో నువ్వు పని ప్రారంభం చేస్తున్నావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. మీకు దమ్ముంటే మేము మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి. ఆక్రమణలు చేస్తున్నది పేద ప్రజలు కాదు, నువ్వే అక్రమంగా పేదల భూములు ఆక్రమణలు చేస్తున్నావ్. ఫోర్త్ సిటీ ఎక్కడ పెడుతున్నావ్. రియల్ ఎస్టేట్ చేస్తున్నావ్. ఎందుకు బ్లఫ్ చేస్తున్నావ్. నల్లగొండ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నావ్. రాజకీయాలు చేస్తున్నావ్. నీకు చిత్తశుద్ధి ఉంటే నీకు నల్లగొండ ప్రజల మీద నిజంగా ప్రేమ ఉంటే పారిశ్రామిక వ్యర్థాలు చెరువుల ద్వారా మూసీలో చేరకుండా తీసుకోవాల్సిన చర్యలు ప్రారంభించు. మూసీ పునరుజ్జీవనానికి మేం



వ్యతిరేకం కాదు. నీ బుల్డోజర్ విధానాలకు, మీ రియల్ ఎస్టేట్ దందాలకు మేం వ్యతిరేకం. నువ్వు ఎంత వెకిలి దాడి చేసినా సరే బాధితులైన ప్రజల పక్షాన నిలబడుతం. నీ దుర్మార్గ విధానాలను ప్రతిఘటిస్తం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

నేను మంత్రి అయిన రోజు నువ్వు నా కారు ముందు డ్యాన్స్ చేసినోడివి.. రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చుక్కలు చూపించారు. నిన్న సచివాలయంలో మీడియాతో రేవంత్ రెడ్డి మాట్లాడిన ప్రతి మాటకు హరీశ్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డివి అజ్ఞానపు మాటలు.. ఆలోచన లేని మాటలు అని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇక తనకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని హరీశ్‌రావు ఫైర్ అయ్యారు. 'నాకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ రెడ్డి అంటుండు. ఆ టైమ్‌లో నువ్వు యేడున్నవ్. బీఆర్ఎస్ పార్టీలో నా శిష్యుని కింద ఉన్నవ్. నేను మంత్రి అయిన నాడు నా కారు ముందు నాతో పాటు డ్యాన్స్ చేసినోడివి నువ్వు. నేను మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు గన్ పార్కు వద్ద నా వెనుక నిలబడి.. నువ్వు చిన్నగ ఉంటవ్ కాబట్టి నిక్కి నిక్కి టీవీలో కనబడేందుకు చూసినోడివి నువ్వు.. మా బీఆర్ఎస్ పొత్తుతోనే నువ్వు మొదటిసారి ఎమ్మెల్యే అయినవ్.. నీకు కృతజ్ఞత ఉన్నదా.. బీఆర్ఎస్ పార్టీ మీద..? అసలు కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతికత నీకు ఎక్కడిది..? సోనియా గాంధీ బలిదేవత.. వెయ్యి మందిని చంపింది అన్న నువ్వు ఇవాళ కాంగ్రెస్ గురించి మాట్లాడవడితివి' అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## గురివింద గింజ తన కింద నలుపు తెల్వదన్నట్టు.. రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు కౌంటర్

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీకి గుండు సున్న వచ్చిన పార్టీ ఎక్కడైనా ఉందా అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్షానికి ఒక్కసీటు రాని సందర్భం తెలంగాణలో బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందట. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాలేదు. మధ్యప్రదేశ్‌లో కూడా ఒక్క సీటు రాలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీనే ఉంది కదా..? గురివింద గింజ తన కింద నలుపు తెల్వదన్నట్టు.. రేవంత్ రెడ్డి ఏం మాట్లాడుతున్నడో అర్థం కావడం లేదు. ఏదైనా మాట్లాడేముందు హోం వర్క్ చేయాలి.. ఆలోచించి మాట్లాడాలి. ముఖ్యమంత్రిని కదా.. ఏది మాట్లాడినా ప్రజలు నమ్ముతారు. ఏది మాట్లాడినా చెల్లుతది అనుకోవద్దు అని హరీశ్‌రావు మండిపడ్డారు. నగరం మధ్య నుంచి నది పోతున్నది ఒక్క హైదరాబాద్‌లోనే ఉందని సీఎం అంటుండు. గంగా, గోదావరి, కృష్ణా అనేక నదులు ఈ దేశంలోని నగరాల మధ్య గుండా ప్రవహిస్తున్నాయి. ఆ మాత్రం అవగాహన ముఖ్యమంత్రికి లేదా..? ఆ స్క్రిప్టు రైటర్లు సరిగా లేకపోతే వారినైనా మార్చుకోవాలి. ఏ నగరం గుండా ఏ నది పోతుందో.. ఆ వివరాలను సీఎంకు పంపిస్తాను. చదువుకోండి.. ఇంకోసారి తప్పు మాట్లాడొద్దని హరీశ్‌రావు హితవు పలికారు.

## మహిళలకి,ఆడపిల్లలకి ఏ సమస్య ఉన్నా ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి






**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**

శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల ఊట్కూర్ బ్రాంచ్ నందు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు,ఈవ్ టీజింగ్,మహిళలపై వేధింపులు, ర్యాగింగ్,బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్స్, రాంగ్ కాల్స్, రాంగ్ మెసేజ్ మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు,చెన్నయ్య మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నెంబర్ 8712670398 కి కాల్ చేసి సమస్యని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అలాగే ఏ హెచ్ టి యు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, బాల్య వివాహం చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా ఏ హెచ్ టి యు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, కళాశాల ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయులు, భరోసా సెంటర్ టీమ్ ప్రమీల, దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు సిపిఎం సంగారెడ్డి జిల్లా మహాసభల ర్యాలీ, సభను జయప్రదం చేయండి





**-సీపీఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజు పిలుపు**

**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )**

పట్టణంలో సిపిఎం సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జహీరాబాద్ ఈనెల 19, 20 తేదీల్లో జరుగుతున్నాయని, ఈ సందర్భంగా రేపు 19న జరిగే ర్యాలీ, సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మహాసభలు జరిగే శెట్కార్ ఫంక్షన్ హాల్, పట్టంలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ సిపిఎం జిల్లా మహాసభలను ప్రజలు కార్మికులు ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ ప్రణాళికను నిర్మించడం జరుగు తుందని, గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు ఉద్య మాలను సమీక్షించి భవిష్యత్తు ఆందోళన పోరాటాలు ఉద్యమాలను రూపకల్పన చేయటం జరుగుతుందని, ఈ మహాసభ లలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటున్నా రని, రెండు రోజులపాటు జరిగే ఈ మహా సభలను జహీరాబాద్ ఏరియా ప్రజానీకం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదానికి జహీరాబాద్ సిపిఎం కార్యకర్తలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి రా%శీ%చందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, నాయకులు మహిపాల్, రాజిరెడ్డి, నరేష్, మసి, రాజు, సూరి తదితరులున్నారు.

## మండల నూతన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ కార్యవర్గ సంఘం ఎన్నిక

**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు బేగరి శివ చందర్ యుపిఎస్ సిద్దాపూర్ మండల అధ్యక్షులుగా పాండు ఎంపీపీఎస్ మాచునూర్ ప్రధాన కార్యదర్శిగా ధర్మ రాథోడ్ యూపీఎస్ కృష్ణపూర్ కోశాధికారి నారాయణ ఎంపీపీఎస్ చీలపల్లి తాండ, మహిళ కార్యదర్శి కృష్ణవేణి జడ్. పి.హెచ్. ఎస్ బర్దిపూర్.ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య, నాయకులు కుర్రి చంద్రశేఖర్, బిట్టు వసంత్ కుమార్ లు పాల్గొన్నారు.




## కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.**



**అచ్చంపేట అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి ):**

అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒక వరం లాంటిది అని అన్నారు. నియోజకవర్గంలో 241 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 100 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో లబ్ధిదారులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కోసం ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించి లబ్ధిదారులందరికి వీలైనంత త్వరలోనే అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అడ్వకేట్ రాజేందర్, ఆర్డీవో మాధవి, తాసిల్దార్లు ,నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 20నపానుగల్ లో సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు

**– ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్**




**వనపర్తి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**

పానగల్ మండల కేంద్రంలో ఆదివారం అక్టోబర్ 20వ తేదీన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్ తెలిపారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో శుక్రవారం మాట్లాడుతూ.. సిపిఐ రాజకీయ విధానం క్యాడర్లోకి బలంగా తీసుకువెళ్లి, గ్రామాల్లో పార్టీని పటిష్టం చేయటం, ప్రజా సమస్యలపై పోరాటం లక్ష్యాలుగా తరగతులు ఉంటాయన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు ఎండి యూసఫ్, ఉమామహేశ్వర్, జిల్లా కార్యదర్శి విజయరాములు 'సమకాలీన రాజకీయాలు', 'వివిధ రాజకీయ పార్టీలు సిపిఐ విశిష్టత"పార్టీ నిర్మాణం'అంశాలపై ప్రసంగిస్తారన్నారు. జిల్లా పార్టీ బాధ్యులు పాల్గొనాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, గోపాలకృష్ణ, పట్టణ నాయకులు జయమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

– ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి కుర్వ మహిపాల్




చేవెళ్ల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి కుర్వ మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయక దాదాపు 7,500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని అన్నారు. నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు.డిగ్రీ మరియు పీజీ పూర్తయినటువంటి విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. ప్రభుత్వానికి విద్యారంగం పైన ఎంత చిత్తశుద్ధి ఉందో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది. ఇప్పటికైనా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోందన్నారు.లేనియెడల రాష్ట్రమంతా విద్యార్థులు అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో కిషోర్, విజయ్, ప్రశాంత్, శివ కుమార్, అఖిల, ప్రవలిక, సంధ్య, పావని, భాను తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## భరోసా ద్వారా మహిళల భద్రతకు "భరోసా" కల్పిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):

వనపర్తి జిల్లాలో అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ, సైకాలజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో నడుపుతున్న భరోసా కేంద్రము బాధితులు ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఫోక్సో, అత్యాచార కేసుల్లో ఉన్న ఎంతోమంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి వారి సాంఘిక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను భరోసా బాధిత సహాయ నిధి కింద 5 నుంచి పదివేల రూపాయల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ఒక గ్రామానికి చెందిన బాధితురాలికి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బాధితుల తక్షణ సహాయం నిధి కింద పీజీ కాలేజీ హాస్టల్ ఫీజు కట్టడానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతాగా తమ కాళ్లపై తాము ఆర్థికంగా ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో భాగం కావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో మహిళల కోసం ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు

– మహిళలు స్వేచ్ఛగా జీవించే హక్కు కోసం కమిటీ ముఖ్య ఉద్దేశం

– డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ సుమ



వనపర్తి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):

పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం 2013 ప్రకారం, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళల కోసం ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని డీహెచ్ఈడబ్ల్యు డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ సుమ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం 2013 ప్రకారం, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళల కోసం ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. మహిళలతో అసభ్యంగా మాట్లాడడం, వారిని మానసికంగా ఇబ్బందికి గురి చేస్తూ చూపులతోనా మాటలతో ఇబ్బందులకు గురి చేసినట్లయితే ఈ కమిటీకి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. కమిటీలో కార్యాలయపు సీనియర్ అధికారిని ప్రొసీడింగ్ అధికారిగా నియమించి మిగతా ముగ్గురిని మహిళలను సభ్యులుగా ఉంచి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఇబ్బంది కలిగినప్పుడు ఈ కమిటీ దృష్టికి తీసుకొచ్చినట్లయితే వారు విచారణ జరిపి అందుకు కారకులైన వారి పైన చర్యలు తీసుకోవడానికి పై అధికారులకు సిఫారసులు చేస్తారని వివరించారు. ఇలాంటి కమిటీలు ఉండడం వల్ల మహిళలు స్వేచ్ఛగా జీవించే హక్కు కోల్పోకుండా ఉంటారని ఆత్మకూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అలాగే ఎమ్మార్వో కార్యాలయంలో కమిటీని ఏర్పాటు చేసి అట్టి కమిటీ మెంబర్స్ యొక్క పేర్లను చాట్ లో నోటీస్ బోర్డులో ప్రదర్శించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో సుజాత , డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ, సుపరిండెంట్ సీనియర్ అసిస్టెంట్ లైవ్ లిస్టు పంచాయతీ సెక్రెటరీ మరియు ఆత్మకూరు ఎమ్మార్వో షేక్ చాంద్ బాషా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికితీయాలి




– విద్యార్థులు తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలని సూచన

– టార్చ్ ర్యాలీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):

పల్లెల్లో ఉన్న క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సి.యం. కప్ ఎంతో దోహదపడుతుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. నవంబరు మాసంలో ప్రారంభం కానున్న సి.యం కప్ క్రీడా జ్యోతినీ వనపర్తి జిల్లాలో సంఘీభావ ర్యాలీగా శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి ర్యాలీ నిర్వహించగా అదనపు కలెక్టర్ జ్యోతి ఇన్చార్జి రతన్ కుమార్ బోస్ నుండి కాగడా అందుకొని ర్యాలీలో ముందు నడిచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నవంబర్ మొదటి వారంలో సి.యం కప్ క్రీడలు, గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించడం జరుగుతుందని ఆ గెలుపొందిన క్రీడాకారులతో హైదారాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అందువల్ల విద్యార్థులు తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలియజేశారు. సి.యం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ర్యాలీ ఇన్చార్జి లు గోకుల్, రతన్ కుమార్ బోస్, మధు, పి. ఈ.టి సురేందర్ తో పాటు క్రీడాకారులు, విద్యార్థులు భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళిక






**- వ్యవసాయ శాఖ అవగాహనలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**

**అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఒ సి సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ తో కలిసి పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో 297 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత సీజన్ లో వరి గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2320 , సాధారణ రకం ధాన్యానికి రూ.2300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. మరి కొద్ది రోజుల్లో రైతులు ధాన్యం తెచ్చే అవకాశం ఉండడంతో వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, రైతులకు తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్ పోర్టు చేయాలనే అంశంపై అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సన్నాలను గుర్తించడంలో అవగాహన తప్పనిసరి సన్న రకం వరి ధాన్యానికి సంబంధించి కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న రకానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తుందని, రైతులకు నష్టం కలగకుండా వాటిని సరిగా గుర్తించాలని చెప్పారు. ఆ తర్వాత సన్నాల గన్నీ బాగులను ప్రత్యేకంగా లోడ్ చేయాలని చెప్పారు. ప్రతి సంచి పై నెంబర్ తప్పనిసరిగా వేయాలన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, డిసీఓ ప్రసాద రావు, డిసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఆధునిక వృత్తి విద్యా కోర్సులు - స్పాట్ అడ్మిషన్లు



**- 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ ఐ.టి. ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డైమండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గాను శుక్రవారం రాష్ట్ర లేబర్ అండ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి నూతనంగా (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో 1. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (40 సీట్లు), 2. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్(24 సీట్లు), 3. బేసిక్ డిజైనర్ మరియు వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (24 సీట్లు) 4. ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ (20 సీట్లు) 5. అడ్వాన్స్ సిఎంసి మిషన్



టెక్నీషియన్ (24 సీట్లు) 6. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్(40 సీట్లు) ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని, కోర్సును బట్టి ఒకటి లేదా రెండు సంవత్సరాల కోర్సులు ఉన్నట్లు తెలిపారు. కోర్సు పూర్తి అయిన వెంటనే ఉపాధి, ఉద్యోగ కల్పన కు ఈ ఆధునిక కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని అక్టోబర్ 30 లోగా భర్తీ చేయాలని గడువు పొడిగించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనం నిర్మాణం పూర్తి కానందున ప్రస్తుతానికి ఉన్న ఐ.టి.ఐ కళాశాలలో ఈ కొత్త కోర్సులను చదివించడం జరుగుతుందన్నారు. భవనం నిర్మాణం పూర్తి అయ్యాక అడ్వాన్స్ ట్రెయింగ్ సెంటర్ కు మార్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త కోర్సుల పై విద్యార్థులకు విస్తృత అవగాహన, ప్రచారం కల్పించి వచ్చిన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు, ట్రైనింగ్ ఆఫీసర్ మొహమ్మద్ ఏహెతేస్ముల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన గృహప్రవేశం వేడుకలు

**-ప్రత్యేక పూజలు పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు**





**నందిగామ, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):**

సబ్ ఇన్స్పెక్టర్ పోశయ్య గీరమ్మ నూతన గృహప్రవేశం వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపాధ్యాయులు నరసింహారెడ్డి పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థిని గిరమ్మ పోశయ్యలు నరసింహ రెడ్డి ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొంగర అర్జున్, రాజేందర్, ఆనందం, అంజయ్య, జగన్, శ్రీశైలం, కండక్టర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థను రూపుమాపి రైతులకు అండగా ఉంటాం



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)**

ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ లో దళారి వ్యవస్థను రూపుమాపి మార్కెట్ కు వచ్చే రైతులకు అండగా ఉంటామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి అన్నారు.ఈ సందర్భంగా వారు కమిటీ సభ్యులతో కలసి మార్కెట్ మొత్తం తిరుగుతూ రైతులు వర్తకులు వినియోగదారులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రైతుల శ్రేయస్సు ముఖ్యమని వారికి గిట్టుబాటు ధర కల్పించేలా చూస్తామన్నారు, వినియోగదారులకు కూరగాయల ధరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని, మార్కెట్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వచ్చిన రైతులకు న్యాయం చేస్తూ దళారీ వ్యవస్థను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే రైతులు వర్తకులు వినియోగదారులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నరసింహ, గణేష్ నాయక్, నరసింహ, నవ రాజ్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, వెంకట్ గుప్తా, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, ఎన్టీఆర్ నగర్ మార్కెట్ కార్యదర్శి ఎం డి వహీద్, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలకు కట్టుదిట్టమైన చర్యలు

- వీడియో కాన్ఫరెన్స్ లో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై కలెక్టర్లకు దిశా నిర్దేశం
- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించబోయే గ్రూప్ 3 పరీక్షలకు వనపర్తి జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ యం. మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. నవంబర్ 17 న ఉదయం, మధ్యాహ్నం అదేవిధంగా నవంబర్ 18న ఉదయం మాత్రమే జరిగే పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎట్టిపరిస్థితుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 8664 మంది అభ్యర్థులకు గాను పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 31 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా టి.ఎస్.పి.ఎస్.సి. రీజినల్ కో ఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్, సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై నారాయణ




**సంగారెడ్డి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి** రాయికోడ్ మండలంలో శుక్రవారం ఎస్సై నారాయణ ఆధ్వర్యంలో హస్నాబాద్ మరియు ప్రధాన రోడ్డు మార్గాలలో వాహన తనిఖీలు నిర్వహించారు. కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని అన్నారు. వాహన దారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని సూచించారు. గంజాయి, గుట్కా మాదకద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయని ఎవరైనా అక్రమ రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు, తుకారం తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుంది

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్







**గద్వాల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా విద్యార్థులందరికీ పోటీ పరీక్షలలో అన్ని రకాల శిక్షణలు అందించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణవేణి చౌక్ వద్ద నిర్వహించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా బీసీ అభ్యర్థి అయిన నీలి శ్రీనివాసులును జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు.వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గద్వాల జిల్లాలో రాబోవు కాలంలో విద్యార్థులకు అండగా ఉండి నిరుద్యోగులందరికీ పోటీ పరీక్షలలో అన్ని రకాలుగా శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలుపాలని మంత్రి ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు అభివృద్ధి పరిచి రైతుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జూరాల,నెట్టెంపాడు,తుమ్మిళ్ల తదితర ప్రాజెక్టులను అభివృద్ధిపరిచి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.బడుగు బలహీన వర్గాల వారి ఉన్నతి కోసం ప్రభుత్వం ఉన్నత పదవులలో అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,10 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో జిల్లాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.కొత్త రేషన్ కార్డులు కూడా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని,ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని,రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నీ చెల్లించడం జరుగుతుందని ఎవరైనా కళాశాలలు మూసి వేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల అప్పుల రాష్ట్రంగా మారింది అన్నారు.సమస్యలన్నీ పరిష్కరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.బీసీ కులగణాలకు అందరు సహకరించాలని రాబోవు రోజులలో నిర్వహించబోయే ఎన్నికలలో బీసీలకు మంచి అవకాశాలు కల్పించనున్నట్లు అయన తెలిపారు.ఇక్కడికి వచ్చే ముందు జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని జిల్లాకు అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ప్రార్థించుకున్నట్లు మంత్రి తెలిపారు.గ్రంథాలయ చైర్మన్ కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు కృష్ణవేణి చెప్పవద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవులు,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ సిరాజుద్దీన్,అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డెప్ప స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 వ్రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులు పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్






**గద్వాల అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -3 రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి పరీక్షలు ప్రశాంతంగా,సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు బి.ఎం.సంతోష్ అన్నారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి తన కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు,పోలీసు అధికారులతో గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, జిల్లా నుండి 8700 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. నవంబర్ 17,18 తేదీలలో జరిగే గ్రూప్ 3 పరీక్షలకు జిల్లాల్లో 25 పరీక్షా కేంద్రాలను గుర్తించామని, పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు 25 మంది చీఫ్ సూపరింటెంట్,29 మంది అబ్జర్వర్లు, 05 మంది అబ్జర్వర్లను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదన కలెక్టర్ నర్సింగ రావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల కోఆర్డినేటర్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.టి.యు.టిఎస్ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




**సిర్గాపూర్ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో DSC -2024 ద్వారా సిర్గాపూర్ మండలానికి విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ సమక్షంలో పి.ఆర్.టి.యు.టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కర్ర నర్సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పి.ఆర్.టి.యు.టిఎస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంజులా దేవి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా బాధ్యులు మల్లేశం, కార్యదర్శులు లక్ష్మణ్, నర్సుగొండ, నవీన్, మరియు నూతన ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## భయపెడుతున్న గ్రామ సింహాలు



**జహీరాబాద్, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం గ్రామంలో ప్రతి వీధిలో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. ఎప్పుడు ఎటు నుంచి ఎవరిపై దాడికి పాల్పడతాయో ఏ హాని తల పెడతాయో భయంగా ఉంది. వాటి భారీ నుంచి బడికి వెళ్లే చిన్నపిల్లలను ప్రజలను కాపాడండి అని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శునకాల బెడద ఎక్కువైందని రోడ్లపై వెళ్లే వారిని వెంబడిస్తున్నాయని చెప్పారు. దీంతో ప్రజలు పిల్లలను స్కూళ్లకు పంపాలంటే భయాందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్నాయి.దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఝరాసంగం గ్రామంలో అశ్రఫ్ అలీ అనే వ్యక్తిపై వీధి కుక్కులు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి వారం రోజుల ముందు మధ్యాహ్నం హోటల్ పని మీద బయటకు వెళ్లిన ఇంటికి వస్తుండగా వీధి కుక్కలు కరిచాయి. దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. దీంతో స్థానికులు భయాం దోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా యువనేత జనంపల్లి ఆరుష్ జన్మదిన వేడుకలు

**-జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురం రెడ్డి...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మనవడు చిరంజీవి జనంపల్లి యువ టైగర్ ఆరుష్ జన్మదిన వేడుకలు రమకృష్ణ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పలువురికి శాలువాతో సత్కరించారు. అనంతరం వారి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ కమిటీ సభ్యులు కాలనీవాసుల సమక్షంలో వేడుకలు నిర్వహించు కోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. నదీపై వంతెన ఎంత అవసరమో ప్రజలకు ప్రభుత్వానికి చాలా ముఖ్యమని, అలాంటి వారికి మా మనవడి పుట్టిన రోజు సందర్భంగా సుమారు 15 మందికి సన్మానం చేయడం మా అదృష్టంగా భావిస్తూ విచ్చేసిన కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు పేరు పేరునా మా మనవడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో మా మనవడికి ఆరోగ్య, విద్య, ఐశ్వర్యాలు మంచి గుణగణాలు కల్పించాలని ఆ భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, కమిటీ సభ్యులు శ్రీధర్, జి ప్రసాద్, కిషోర్, వెంకటేశ్వరరావు, పి సూర్యనారాయణ, రవి కిరణ్ , సూర్యనారాయణ, పురుషోత్తం, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా నీ చల్లని దీవెనలు ఉండాలి

**-వేలంలో మణిహారం దక్కించుకున్న వెంకట్ గౌడ్ (గజినీ )**



**కొల్చారం (ప్రజాజ్యోతి)** మండల కేంద్రం కొల్చారం లోని శివాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద నవరాత్రులు ప్రత్యేక పూజలు అందుకున్న మణిహారాన్ని గురువారం రాత్రి జరిగిన వేలంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ గజిని 10008/- రూపాయలకు దక్కించుకున్నారు. కాగా శుక్రవారం ఉదయం శివాలయంలో దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట్ గౌడ్ ( గజినీ ) కి అందజేశారు. ఆలయ పూజారి మురళీధర్ పంతులు మంత్రోత్సహారణల మధ్య పూజలు చేసి అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ దిన దినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభాకర్, రాజిరెడ్డి, చెన్నయ్య, పెద్దాపురం అశోక్,చౌరిగారి సంతోష్, అంజయ్య, సిద్దిరాములు తదితరులు ఉన్నారు.

## మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు దోహదం



**-ఈ నెలాఖరు వరకు ప్రవేశాలకు అవకాశం**

**-కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి**

**-అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు**

**సంగారెడ్డి , అక్టోబర్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=**

మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) దోహదపడతాయని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాలకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రాలను అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, ఈ నెలాఖరు లోపు పూర్తి స్థాయిలో ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా కార్మిక శాఖ అధికారి రవీంధర్ రెడ్డి కి ఏటీసీ కేంద్రాల ఏర్పాటు పై దిశానిర్దేశం చేశారు. ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, ఏటీసీ కేంద్రాల గురించి అవగాహన పెంపొందించేందుకు వీలుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఏటీసీ కేంద్రాలలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఒకటి రెండు రోజుల్లోనే తాను క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తానని అన్నారు. తొలి విడతగా జిల్లాలో సంగారెడ్డి ,హత్నూర, ఐ టి ఐ లు గుర్తించి , ఏటీసీ లుగా అప్ గ్రేడ్ చేయబడ్డాయని అన్నారు . ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.



ప్రస్తుతం ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రాంగణాలలోనే ఏటీసీ కేంద్రాలను కొనసాగిస్తూ, ఆయా కోర్సులలో శిక్షణను ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే అన్ని వసతులు, సదుపాయాలతో నూతన భవనాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఏటీసీ కేంద్రాలలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ( ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్స్ ( ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ ( ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్డ్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వారి సామర్థ్యాన్ని బట్టి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సులు దోహదపడతాయని కలెక్టర్ సూచించారు. స్వయం ఉపాధిని ఏర్పర్చుకుని పారిశ్రామికవేత్తలుగా స్థిరపడవచ్చని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ఎస్సెస్సీ మెమో, టీ.సీ, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. ప్రవేశాలకు ఈ నెల 31 చివరి తేదీ అయినందున గడువులోపు అర్హత, ఆసక్తి కలిగిన వారు ఏటీసీ కేంద్రాలలో నిర్దేశిత కోర్సులలో ప్రవేశాలు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని పని దినాలలో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంగారెడ్డి ,హత్నూర, ప్రభుత్వ ఐ.టీ.ఐ, లో ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు . సంబంధిత వివరాల కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రిన్సి పాల్ ఫోన్ నెంబర్ 9848935146, హత్నూర ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రిన్సి పాల్ ఫోన్ నెంబర్ 9963004960 ను సంప్రదించవచ్చని తెలిపారు .

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వెంటే ఉంటా మాజీ జెడ్పీటీసి



**నారాయణఖేడ్, అక్టోబర్ 18,ప్రజా జ్యోతి, :**

మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తానని బిఆర్ఎస్ పార్టీలోని ఉండి పార్టీ శ్రేయస్సు కోసం పనిచేస్తానని నారాయణఖేడ్ మాజీ జెడ్పీటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ అన్నారు. ఇప్పటివరకు జరిగిన పరిణామాలు ఒక పీడ కలలాగా మర్చిపోతానని ఇకపైనుండి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నేను సహాయశక్తుల పనిచేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరు కలిసికట్టుగా పనిచేసే రాబోయే ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ విటల్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, %జూఖఎం% చైర్మన్ కృష్ణ గౌడ్, నాయకులు ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## డిఏ లు మంజూరు చేయాలి

**పాపన్నపేట,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):**





ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే డిఏ లు మంజూరు చేయాలని పిఆర్ టియు నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా అ శాఖ రాష్ట్ర నాయకులు వెంకటరామిరెడ్డి,లింగప్ప,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పంతులు రాజు,సురేష్ శుక్రవారం పాపన్నపేటలో మాట్లాడారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐదు డిఏ లు ఇవ్వాల్సి ఉందన్నారు.కాగా ఇందులో కనీసం మూడు డిఏ లు మంజూరు చేయాలని,త్వరలో జరగబోయే మంత్రివర్గ సమావేశంలో ఇట్టి విషయంపై ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## మారుతి ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**అడ్డాకుల, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**

మూసాపేట మండల కేంద్రంలో మారుతి ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రోప్రైటర్ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, మండల అధ్యక్షులు శెట్టి శేఖర్, నాయకులు బాల నరసింహులు, సి.హెచ్ గోవర్ధన్, దశరథ్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యలను త్వరగా పరిష్కరించండి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతి నిధి**

బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ తూర్పు శివారు కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు మరియు కార్యవర్గసభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కలిసి వివిధ కారణాల వలన పెండింగ్ లో ఉన్న డ్రైనేజి ట్రంక్ లైన్ సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని కోరడం జరిగింది. కాలనీలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన తలెత్తుతున్న సమస్యలని దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో రెండు విడతలుగా నిధులు మంజూరు చేయించి దాదాపుగా 3.5 కోట్లతో రెండు వరసల పైపులు వేయించడం జరిగిందని మధ్యలో వ్యవసాయదారుల భూములు ఉండడం వలన ముందుకు సాగలేదని వారిని సాధ్యమైన త్వరగా పిలిచి మాట్లాడి ట్రంక్ లైన్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కాలనీలలో ఇదివరకే 5 కోట్ల నిధులతో భూగర్భ డ్రైనేజి కొరకు శంకుస్థాపనలు చేశామని ఔట్లెట్ కలిసిన చోట ఇప్పటికే పనులు పూర్తి చేశామని మిగితా కాలనీలలో కూడా డ్రైనేజీ ట్రంక్ లైన్ పూర్తి చేసి భూగర్భ డ్రైనేజి పనులు మొదలు పెడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ



సీనియర్ నాయకులు సుమన్ గౌడ్, యూత్ అధ్యక్షులు రాఘవేందర్ రావు మరియు వివిద కాలనీల అధ్యక్షులు మనోజ్ కుమార్, కృష్ణ, శ్రీశైలం, రమేష్, రాజు గౌడ్, నర్సి రెడ్డి, లక్ష్మీపతి, యాదిరెడ్డి, రాంబాబు నాయక్, సూర్య నాయక్ శశి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరణ చేయాలి

**ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ రోజు రాకేశ్ మోహన్ డొబ్రియల్ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణ అధికారి హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పాత పోచంపల్లి రోడ్డు విషయంలో గతంలో మిమ్మల్ని కలిసి పలుసార్లు ప్రస్తావన చేయడం జరిగిందని తెలిపారు.దానిలో భాగంగా గతంలో అట్టి ఫారెస్ట్ స్థలంలో రోడ్డు వేయడానికి ఎక్కువ స్థలం అటవీశాఖ వారికి ఉందని తెలియజేసిన నేపథ్యంలో ప్రస్తుతం అధికారులు చేసిన సర్వే ప్రకారం కేవలం 200 మీటర్ల కంటే తక్కువ స్థలం ఫారెస్ట్ వారి అధీనంలో ఉందని వారికి తెలిపారు.కావున మీరు అట్టి రోడ్డు విషయంలో తగు నిర్ణయాలు తీసుకోవాలని సుధీర్ రెడ్డి కోరడం జరిగింది.దానికి వారు మాట్లాడుతూ రోడ్డు విషయంలో 200 మీటర్ల ఫారెస్ట్ స్థలం గురించి తప్పకుండా పలువురు అధికారులచే చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,రవి ముదిరాజ్,అశోకప్ప తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డిని గెలిపించాలి

**జగదేవపూర్, అక్టోబర్18(ప్రజాజ్యోతి)**




కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, పిఆర్టీయూ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి మద్దతుగా జగదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం గురించి ఫామ్ 19 జగదేవపూర్ మండలంలోని ఉన్నత పాఠశాలలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఉపాధ్యాయునికి అందజేయడం జరిగింది. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో నిరంతరము పోరాడుతూ ఎన్నో జీవో లను తీసుకొచ్చి ఉపాధ్యాయుల సంక్షేమం గురించి పాటుపడే అతిపెద్ద ఏకైక సంఘం.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి బొద్దు నాయక్, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, నరసింహారెడ్డి, రఘురాములు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు, మండల అసోసియేట్ అధ్యక్షులు నగేష్, మండల ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులు అనురాధ, కార్యదర్శి రంజిత్ కుమార్, ఉపాధ్యాయ సోదరి సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

పరిగి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):

పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులతో పాటు మండల విద్యాధికారి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ నేటి సమాజంలో అంతర్జాతీయంగా మహిళల అక్షరాస్యత సాధనలో ముందడుగు వేయడంలో ప్రతి దేశం ప్రముఖ పాత్ర పోషించడం జరుగుతుందని, దేశ ఆర్థికంగా అలాగే అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు మహిళల కోసం మహిళల అక్షరాస్యత సాధించేందుకు ఆయా దేశాలు గట్టి ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉండేందుకు అవకాశం ఉంటుందని మండల విద్యాధికారి గోపాల్ సూచించారు. ప్రతి విద్యార్థిని చదువు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఎటువంటి కష్టాలైనా ఎదుర్కొని సాధించేందుకు గట్టి సంకల్పంతో ముందుకెళ్లాలని, చదువులో అభివృద్ధి చెందాలని బాలికలకు సూచించారు. ప్రతి విద్యార్థి ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా మంచి ఫలితాలను సాధించి , ఉన్నత శిఖరాలకు ఎదగాలని



అలాంటి ఆకాంక్ష ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని బాలికలకు మండల విద్యాధికారి ఎం.గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి




- చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్
- వాలీబాల్ విజేత బ్లూ ఆర్మీ టీం

చేవెళ్ల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. ఆలూరు గ్రామంలో బ్లూ ఆర్మీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా ఆలూరు గ్రామ బ్లూ ఆర్మీ టీం గెలిచింది. రెండో స్థానంలో వెంకటాపూర్ తండా మూడో స్థానంలో శివ రెడ్డి పేట టీమ్లు నిలిచాయి. ఈ సందర్భంగా చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్



ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన బ్లూ ఆర్మీ టీంకు షీల్డ్ ను 15000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులు హలో టోర్నమెంట్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకుల యొక్క ప్రతిభను గుర్తించవచ్చున్నారు. టోర్నమెంట్ నిర్వహించిన బ్లూ ఆర్మీ సభ్యులను అభినందించారు. స్పాన్సర్ చేసిన వెంకటేష్ ను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు బాబర్ గ్రామ పెద్దలు ఆటగాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# నీటిశుద్ధీకరణ యంత్రాన్ని బహుకరించిన స్ట్రీట్ కాస్ సెల్ఫ్ ఆర్గనైజేషన్



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన మండల విద్యాధికారి డి వెంకటేశం మాట్లాడుతూ నీటిశుద్దీకరణ యంత్రం ద్వారా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు శుభ్రమైన త్రాగునీరు అందుబాటులోకి వచ్చిందని, దీనిని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలి అని సంస్థ యొక్క ప్రతినిధులను కోరి, వారికీ అభినందనలు తెలియజేశారు. నీటిశుద్దీకరణ యంత్ర ప్రారంభోత్సవానికి మండల విద్యాధికారి డి వెంకటేశంతో పాటు సంస్థ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.....

# అమ్మవారి దీవెనలు కోటి ఆశీస్సులు

-అందరు సుభిక్షంగా ఉండాలి

-బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్

కొల్చారం (ప్రజాజ్యోతి )



మండల కేంద్రం లోని శివాలయం వద్ద ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో విశేష పూజలు అందుకున్న లడ్డును గురువారం రాత్రి శివాలయంలో దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంలో బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ 5000 రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ అమ్మ వారి కృప వలన ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఆలయ పూజారి మురళీధర్ పంతులు మంత్రోత్సహరణాలతో ఆశీర్వదించారు. కార్యక్రమం లో దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు వడ్ల ప్రభాకర్, రాజిరెడ్డి, ఆకుల సిద్ధిరాములు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ లో మెరిసిన శ్రీచైతన్య విద్యార్థులు



మేడిపల్లి(ప్రజా జ్యోతి) :

ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ సైన్స్ పోటి పరీక్షల ఫలితాలలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలోని శ్రీ చైతన్య విద్యార్దులు ప్రతిభ కనబర్చి బంగారు పథకాలను సాదించారు. శుక్రవారం శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కరస్పాండంట్ సామ అశోక్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నుండి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్దులు టి.తేజస్వి తొమ్మిదవ తరగతి స్టేట్ టాపర్ గా నిలిచి వెయ్యి రూపాయల స్కాలర్షిప్ తో పాటు బంగారు పతకాన్ని సాదించిందని,బి.అక్షిత్ కుమార్,అభినయగ సాయి,లోకేష్ పవన్,రిషిదర్ రెడ్డిలు కూడ బంగారు పతకాలు సాదించినట్లు తెలిపారు. వీరితో పాటు పదవ తరగతికి చెందిన సాత్విక్,యాస్మిన్,ప్రజ్వల మనస్వినిలు బంగారు వెండి,కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ పతకాలన్ని స్కూల్ కరస్పాండెంట్ సామ అశోక్ రెడ్డి అందించడంతో విద్యార్దుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రతి ఏడాది ఇలాంటి కాంపిటీషన్ పోటీలలో శ్రీ చైతన్య విద్యార్దులు పాల్గొని పతకాలు సాదించడం గర్వకారణమని అన్నారు.

# దశల వారీగా డివిజన్ అభివృద్ధికి కృషి

- రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్.
- నాణ్యతలో రాజి పడకుండా రోడ్డు నిర్మించాలని ఆదేశం.



మేడిపల్లి (ప్రజా జ్యోతి) :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్15డివిజన్లో బీటి రోడ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మల్లాపూర్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి సూరజ్ నగర్ కాలనీ వరకు చురుకుగా సాగుతున్న బీటీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ పర్యవేక్షించారు. నాణ్యతలో రాజీ పడకుండా త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను,అధికారులను కొత్త దుర్గమ్మ కూడా ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే చెంగిచెర్ల బోడుప్పల్ ప్రజలకు అత్యంత సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, సూరజ్ నగర్ కాలనీ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్,సిద్ధులు,అక్బర్,పద్మారెడ్డి, బాలరాజ్,రమణారెడ్డి,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సీఈఓ సాయి రెడ్డి



కొల్చారం (ప్రజాజ్యోతి )

రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని కొంగోడు , నాయిని జలల్పూర్ గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో డైరెక్టర్ల సమక్షంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నికీ రైతులందరూ నాణ్యమైన ధాన్యాన్ని తరలించి సహకరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కామన్ వెరైటీ ధాన్యానికి క్వింటాలుకు రూ.2300, సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 2320 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవంలో వైస్ చైర్మన్, గంప లక్ష్మయ్య నాయిని శేషగిరి,కుర్మ యాదగిరి,గొల్ల పండరి, అంబరేష్, లక్ష్మీ నరసమ్మ, గోపాల్, మానయ్య దుర్గా గౌడ్, దుర్గేష్, నాయకులు వెంకట్ నర్సింలు, విట్టల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జింక పిల్లను అటవీ శాఖ అధికారులకు అప్పగించిన ఎస్సై కురుమయ్య




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలం జక్కన పల్లి శివారు ప్రాంతం వ్యవసాయ పొలంలోకి వచ్చిన జింక పిల్ల పై శుక్రవారం ఉదయం కుక్కలు దాడి చేశాయి. ఆ కుక్కల నుండి జింకను గ్రామస్తులు రక్షించి స్థానిక ఎస్సై కురుమయ్యకు తన కార్యాలయంలో అప్పగించారు. ఎస్సై కురుమయ్య తెలిపిన వివరాలు: జక్కన పల్లి గ్రామ శివారులోని పొలంలో మేత కోసం వచ్చిన జింక పిల్లపై కుక్కలు దాడి చేసేందుకు వెంబడించాయి. అక్కడే ఉన్న గ్రామస్తులు గమనించి కుక్కల బారినుంచి జింక పిల్లను కాపాడి ఎస్సై అందజేయడం జరిగింది. అయితే ఈ విషయాన్ని సంబంధిత అటవీశాఖ అధికారులకు ఎస్ఐ సమాచార అందించారు. ఎస్సై కుర్మయ్య సమక్షంలో అటవీశాఖ అధికారులకు జింక పిల్లను అప్పగించారు. కుక్కల బెడద జింకను కాపాడిన గ్రామస్తులను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.

# పరిగి "షీ" టీమ్ పోలీసుల అవగాహన కార్యక్రమం





పరిగి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, పరిగి డీఎస్పీ కరుణా సాగర్ రెడ్డి ఆదేశానుసారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని, జెడ్పీ హెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింలు ఆధ్వర్యంలో అలాగే సిడ్బ్యుసి చేయిర్ పర్సన్ వెంకటేష్, ఎంఈఓ గోపాల్ సమక్షంలో అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, 1)మహిళ పై జరుగుతున్న నేరాలు. 2)100డైయల్ "షీ" టీమ్ నం -181.3) సీసీ కెమెరాలు.4)బాల్య వివాహాలు.5)బాలకార్మికవ్యవస్థ. 6)కమ్యూనిటీ పోలిసింగ్. 7)మానవ అక్రమ రవాణా.8)మద్యపాన నిషేధం. 9)బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు. 10)గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. 11) సైబర్ క్రైం టోల్ ఫ్రీ నెం: 1930 పై అవగాహన. వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం లావణ్య, ఇన్చార్జి డిసిపియు శ్రీకాంత, చైల్డ్ లైన్ రాజు నాయక్, మరియు, సిడ్బ్యుసి మెంబర్ ప్రకాశ్, మరియు "షీ" టీమ్ సభ్యులు శోభ రాణి పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి






-మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

-విద్యార్థులకు స్వచ్ఛభారత్ కిట్స్ పంపిణీ

కల్వకుర్తి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలనితడి చెత్త పొడి చెత్తపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం అన్నారు.కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల శాఖ మై భారత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పై అవగాహన సదస్సు కార్యక్రమం స్థానిక కల్వకుర్తి సరస్వతి శిశుమందిర్ లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడారు ప్రతి ఒక్కరం పరిసరాలు శుభ్రం చేసుకోవాలని ,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన పెంచుకోవాలి అని ముఖ్యంగా కల్వకుర్తి పట్టణం స్వచ్ఛ భారత్ లో పరిశుభ్రత లో కేంద్ర రాష్ట్ర పురస్కారాలు అందుకొని స్వచ్ఛత లో ప్రజలను అవగాహన పరుస్తున్నాము అని తెలిపారు.సేవ బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని యువత ప్రతి అదివారం స్వచ్ఛ్ భారత్ లో పాల్గొనాలి అని కోరారు . అనంతరం విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్ కిట్స్ (డ్రెస్,టోపీలు,పెన్నులు) పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు ,పాఠశాల ప్రధానాచార్యులు రాజు , సేవా బృందం సభ్యులు హర్షిత్ ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు హెరిటేజ్ సంస్థ అవగాహన కార్యక్రమం



నారాయణఖేడ్ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి)

కిష్టాపూర్ గ్రామంలో పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ అందిస్తున్న ప్రయోజనాల గూర్చి రీజినల్ హెడ్ వరప్రసాద్ తెలియజేసారు. హెరిటేజ్ పాల సేకరణ కేంద్రంలో పాలు పొసే రైతు ఆధార్ కార్డు తో పేరు నమోదు చేసుకుంటే ఆ రైతుకు ఉచిత భీమా రూ 200000 అందించబడుతుందని తెలిపారు. హెరిటేజ్ డెయిరీ పాల సేకరణ కేంద్రంలో పాలు విక్రయించే రైతులకురూ 300 సబ్సిడీతో కూడిన పశువులకు భీమా అందించబడుతుంది. ఒక్కో పశువును బట్టి రూ 30000 నుండి రూ 100000 వరకు మార్కెట్ విలువ కలిగిన పశువులకు భీమా వర్తిస్తుందని తెలిపారు. భీమా ప్రీమియం రేట్ 4.83% మయు జిఎస్టి 18%ఇది సాధారణ మార్కెట్ రేట్ కంటే చాలా తక్కువగా హెరిటేజ్ అందిస్తుందని తెలిపారు. సబ్సిడీపై రైతులకు అధిక ప్రోటీన్ 24% కలిగిన మిల్క్ జాయ్, బఫలో ఫీడ్, డెయిరీ సుప్రీం దాణాలు అందిస్తున్నామని మరియు రైతులు వీటిని ఉపయోగించి అధిక పాల దిగుబడి అధిక వెన్న శాతంతో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. సబ్సిడీపై డీవార్మింగ్ మరియు క్యాల్షియం, మినరల్ మిక్చర్ అందిస్తున్నామని తెలిపారు. రైతులకు పశువుల కొనుగోలుకు రుణాలు హెరిటేజ్ ఫైన్లీజ్ లిమిటెడ్ నుండి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ సీసీ యూనిట్ మేనేజర్ రాశిగా సాయిలు, సూపర్వైసేర్ శ్రీకాంత్, పాల ప్రతినిధి మోహన్ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికను సిద్ధం చేశా



- మెదక్ జిల్లాలో త్వరలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు
- ప్రభుత్వ నిధులు, ఎంఎస్ఎస్ఓ నిధులతో ప్రత్యేక అభివృద్ధికి త్వరలోనే శ్రీకారం
- కొంటూర్ చెరువు ప్రాంతంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తా
- పోచారం, మెదక్ ఖిల్లా, ఏడుపాయల ను టూరిజంగా ఏర్పాటు
- వంద ఫీట్ల ఎత్తుతో ఏసయ్య, అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తా
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ హవేళిఘణపురం మండలం కూచన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి మహేందర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విందు లో పాల్గొన్న నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రాథమిక సహకార సంఘం సొసైటీ చైర్మన్ చిలుముల హన్మంత రెడ్డి, బొజ్జ పవన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సాబ్, లక్కరు శ్రీనివాస్, శేరి మహేందర్ రెడ్డి, పరుశురాం గౌడ్, బాల కిషన్, మొండి పద్మారావు, శ్రీనివాస్, కిరణ్ గౌడ్, సిరిమల్లె శ్రీను, శ్రీకాంత్, అక్బర్, నాగిరెడ్డి, బూర్గుపల్లి శ్రీనివాస్, రాములు, దమ్ము యాదగిరి, లింగాల సంతోష్, మాజీ సర్పంచ్ దేవ గౌడ్, నర్సింహ్మ రెడ్డి, మాజీ ఎంపిటీసి ప్రవీణ్ లతో పాటు తదితరులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా నెరవేర్చుతానని ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అభివృద్ధిలో మెదక్ జిల్లా ను అగ్రబాగాన ఉండేలా ప్రణాళికను సిద్ధం చేసాను మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ స్పష్టం చేశారు. మెదక్ నియోజక వర్గంలోని మెదక్ ఖిల్లా, చర్చి, పోచారం అభయారణ్యం, ఏడుపాయల ను ప్రత్యేక నిధులతో ప్రత్యేకత చాటుకునేలా అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఖండాతరఖ్యాతి గాంఛిన చర్చిలో పెద్ద ఏసు విగ్రహం ఏర్పాటే లక్ష్యం... ప్రపంచఖ్యాతి గాంఛిన మెదక్ కెథిడ్రల్ చర్చి దేశానికే తలమానికం అని... నియోజక వర్గానికి హైలెట్ గా నిలిచిందని... కరువున్న సీమలో కరుణామయుడు గా చర్చి అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తానని చర్చి విషయం ప్రస్తావించిన విలేకరులతో ఆయన మాట్లాడారు. దాదాపు యాభై నుంచి వంద ఫీట్ల ఎత్తున్న ఏసు విగ్రహాని ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు. మెదక్ లో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం....

మెదక్ పట్టణంలో మిగతా విగ్రహాల కన్న అంబేద్కర్ విగ్రహం చిన్నగా ఉందని... అలా కాకుండా జిల్లాలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పేరుకే మెదక్ కాని పదేండ్లలో స్పష్టమైన అభివృద్ధి చేయలేదని ఆయన



విమర్శించారు. కొంటూర్ చెరువు పై మహనీయుల విగ్రహాల ఏర్పాటు మెదక్ %-% చేగుంట రహదారి పై ఉన్న కొంటూర్ చెరువు ఆహ్లాదకరంగా ఉండేలా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. హైద్రాబాద్ ప్రధాన రహదారి కాబట్టి ట్యాంక్ బండ్ లాగా ఏర్పాటు చేసి మహనీయుల విగ్రహాలతో పాటు మెదక్ ప్రజలకు పెన్నిదిగా నిలిచిన కేవల్ కిషన్ విగ్రహంతో పాటు ప్రజల అభ్యర్ధన మేరకు ఆయా విగ్రహాలను ఏర్పాటు చేద్దామని ఆయన హామినిచ్చారు. పోచారం అభయారణ్యంతో పాటు పోచారం డ్యాం ను అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. మెదక్ ఖిల్లా అభివృద్ధికి కూడా నిధులు తెస్తానని తెలిపారు. ఏడుపాయల దేవస్థానం అభివృద్ధిని కనివినీ ఎరుగని రీతిలో ఈ ఐదేండ్ల పాలనలో చేస్తానని తెలిపారు. అలాగే మెదక్ పట్టణంలోని మిని ట్యాంక్ బండ్ ల సుందరీకరణ పనులు పూర్తి చేస్తానని ఆయన హామినిచ్చారు. మెదక్ చౌరస్తాల విషయంలో కొంత ఆలస్యం జరిగినా.... ప్రత్యేక నిధులతో చౌరస్తాల అభివృద్ధి తో పాటు వెల్ కం మెదక్ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి మెదక్ పట్టణం నోచుకోలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోనే మెదక్ నియోజక వర్గం హైలెట్ గా నిలిచేలాగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

మెదక్ నుండి తరలిపోయిన అన్ని కార్యాలయాలను ఎన్నికల్లో హామిలో భాగంగా మెదక్ కు రప్పిస్తానని ఆయన అన్నారు. అందులో భాగంగా యుద్ధప్రాతిపదికన కన్సర్ వేటర్ ఆఫ్ ఫారెస్ట్, అసిస్టెంట్ డైరెక్టర్, డ్రగ్స్ అండ్ కెమిస్ట్రి ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రుల దృష్టికి తీసుకెళ్ళానని, ఆయా మంత్రులకు కూడా లేఖలు పంపించానని అవి త్వరలోనే మీడియా సమక్షంలో తెలుపుతానని ఆయన అన్నారు. తరలిన జింకలను కూడా తీసుకువస్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అలాగే తరలి పోయిన పి.జి. కళాశాలను ఏర్పాటు చేస్తానని ఆయన హామినిచ్చారు. వైద్య విషయంలో మెదక్ కు మెడికల్ కళాశాలను రప్పించడంలో క్రియాశీల పాత్ర పోషించానని, జిల్లా ఔషద గిడ్డంగి కేంద్రం ను కూడా మెదక్ కు తీసుకువచ్చానని, గతంలో సంగారెడ్డికి వెళ్ళి మందులు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కూచన్ పల్లి లో ఎస్.సి.సి. సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా కూచన్ పల్లి విద్యార్థులు, తల్లిదండ్రుల కోరిక మేరకు ఎస్.ఎస్.సి. సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామినిచ్చారు. వడ్ల కొనుగోలు విషయంలో పూర్తిగా పంట చేతికి రాకముందే ప్రతి గింజ ను కొనుగోలు చేయాలనే ఉద్దేశ్యంతో ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే మెదక్ జిల్లాకు రెసిడెన్షియల్ పాఠశాలలు మెదక్ జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు... ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకురానున్నట్లు మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. ఇట్టి విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని, లేఖను కూడా అందజేశానని ఆయన అన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

-ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ దొంతగోని శివ కృష్ణ:




ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్లని విడుదల చేయాలని ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ దొంతగోనిశివ కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7.500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబస్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. డిగ్రీ, పీజీ ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థలను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్, వీరపట్నం ABVP నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, ఆదర్శ్ , సన్నీ

## పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టాలి

-టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు గౌరారం గోపాల్,నరేందర్ గౌడ్

బొంరాస్ పేట్ అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:



2024 DSC,ద్వారా నియామకమైన ఉపాధ్యాయులతో పాటు అదనంగా పాఠశాలలో పనిచేస్తున్న విద్య అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్లను మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలకు సర్దుబాటు చేపట్టాలని గౌరవ మండల విద్యాధికారికి టీఎస్ యుటిఎఫ్ పక్షాన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గౌరారం గోపాల్ మాట్లాడుతూ మండలంలోని యుపిఎస్ పాఠశాలలు వడిచర్ల, బురాన్పూర్, ఎన్కేపల్లి కొత్తూరు,నాందాపూర్ ఏరుపమల్ల తదితర పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు.వృత్తిలోకి ప్రవేశించిన నూతన ఉపాధ్యాయులకు వృత్తిపరమైన సలహాలు సూచనల కొరకు శిక్షణ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు.నూతన ఉపాధ్యాయులకు రావలసిన ఎంప్లాయి ఐడి,ప్రాన్ నంబర్ కేటాయింపులకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై ఎంఈఓ హరిలాల్ సానుకూలంగా స్పందించారు.

# రాష్ట్ర మీసేవ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కాజా పాషా




**బొంరాస్ పేట్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి:**

బొంరాస్ పేట్ మండల కేంద్రంలో కె.పి మీ సేవ కేంద్రం నిర్వహిస్తున్న కాజా పాషా శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అసోసియేషన్ అధ్యక్షులు నియమించారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. రాష్ట్రంలో మీసేవ నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని కాజా పాషా తెలిపారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్ ఖాన్ కు ఘనంగా సన్మానం



**కొడంగల్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ వ్యవసాయం మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా ఎన్నికైన ఆసిఫ్ ఖాన్ కు కొడంగల్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ మునీర్, అచ్చు కట్ల శ్రీకాంత్, ముకీద్, కళ్ళుబాయి, ఖాద్రి మోటార్స్ జిఎం నర్సింగ్ లు అభినందించి,శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మునీర్ మాట్లాడుతూ పార్టీ కోసం చేసిన కృషి ,పార్టీ కష్టకాలంలో తాను పడ్డ తపనను ,పార్టీ బలోపేతానికి చేసిన ప్రయత్నాన్ని గుర్తించి అధిష్టానం పై పదవిని కేటాయించిదని ,పార్టీలో కష్టపడ్డవారిని అధిష్టానం ఎప్పుడైనా గుర్తిస్తుందనడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియామకమే ఒక ఉదాహరణ అని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక రవాణాపై మరింత కఠినతరం

**-ట్రాక్టర్ సీజ్ డ్రైవర్ పై కేసు నమోదు**

**తాండూర్ అక్టోబర్ 18ప్రజా జ్యోతి :-**

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్ ను సీజ్ చేయడంతో పాటు అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని తాండూర్ పట్టణ సిఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణ శివారులోని కాగ్న నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న కుద్దుల రమేష్ (రాము) నివాసం పాత తాండూర్ కు చెందిన వ్యక్తిపైన కేసు నమోదు చేసి ఇసుక ట్రాక్టర్ సీజ్ చేయడం జరిగిందని చెప్పారు. ఎంతటి వారైనా సరే అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపైన కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# మన ఇసుక - మన వాహనం ద్వారా ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్






**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి అక్టోబర్ 18:**

నారాయణపేటజిల్లాలో గుర్తించిన ఇసుక రీచ్ ల నుంచి మన ఇసుక మన వాహనం (ఆన్ లైన్) ద్వారా ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన డి.ఎల్.ఎస్.సి( డిస్ట్రిక్ట్ లెవెల్ స్యాండ్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో గృహ అవసరాల నిమిత్తం ఇసుక కావాల్సిన వారు మన ఇసుక -మన వాహనం ద్వారా అనుమతులు పొంది ఇసుకను తీసుకోవచ్చని ఆమె తెలిపారు. జిల్లాలో ఆన్ లైన్ ఇసుక రవాణా ను రెండు మూడు రోజులలో ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆమె ఆదేశించారు.సమావేశంలో మైనింగ్ ఏడి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 7 ఇసుక రీచ్ లు ఉన్నాయని కానీ వాటిలో ప్రస్తుతం మాగనూరు మండలం వర్కూర్ లో మూడు, మక్తల్ మండలం దాసర్ దొడ్డి లో ఒక రీచ్ లో ఇసుక అందుబాటులో ఉందని, ఈ నాలుగు రీచులలో మొత్తం 65,554 క్యూబిక్ మీటర్ల ఇసుక ఉన్నట్లు భూగర్భ జల వనరుల శాఖ అధికారులు రిపోర్ట్ ఇచ్చారని కలెక్టర్ కు తెలిపారు. ఇక మిగిలిన కొత్తపల్లి, లింగాల్ చేడ్, నందిగామ, నాగిరెడ్డిపల్లి రీచ్ లలో వర్షాల కారణంగా ఇసుక రవాణా సాధ్యం కాదని ఆయన చెప్పారు. అయితే మైనింగ్, గ్రౌండ్ వాటర్, తహసిల్దార్లు రీచుల పరిశీలన ఎలా చేశారని, ఇదివరకు జిల్లాలో కొనసాగించిన ఆన్ లైన్ ఇసుక బుకింగ్, అనుమతులు, ఓటిపి,రవాణా, ఒక రీచ్ లో రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇదివరకు ఉన్న ఈ ఇసుక విధానాన్ని స్టడీ చేసేందుకు ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు.అలాగే ఇతర జిల్లాలలో కొనసాగుతున్న ఆన్ లైన్ ఇసుక రవాణా గురించి తెలుసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల మేరకు జిల్లాలో ఇసుక రవాణాను కొనసాగించాలన్నారు.పట్టా ల్యాండ్ల లో ఇసుక రవాణాకు సంబంధించి ఆయా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆమె సూచించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్, భూగర్భ జల వనరుల శాఖ అధికారిని రమాదేవి,జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, మిషన్ భగీరథ ఏంట్రా ఈ ఈ రంగారావు, మక్తల్, మాగనూరు తహసిల్దార్లు సతీష్ కుమార్, సురేష్, కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# మర్పల్లి మార్కెట్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

**- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి):**



మర్పల్లి మార్కెట్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శు క్రవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర శాసన మండలి చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రైతు రుణ మాఫీ, ఆరు గ్యారంటీ ల స్కీం లను ప్రతి ఒక్కరికి అందించడం ప్రభుత్వ లక్ష్య మన్నారు.ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చేయగలుగుతున్నమ్మన్నారు. మార్కెట్ కమిటీకి ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రభుత్వానికి, మార్కెట్ కు, రైతులకు మంచి పేరు వచ్చేలాగా మార్కెట్ కమిటీ కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక లాంటి రైతులకు సేవ చేసే అవకాశం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చిందని, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతగా పనిచేసి రైతులకు సేవ చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం, రైతాంగానికి చేయాల్సిన అన్ని పనులను తమ ప్రభుత్వం అందజేస్తుందని, రైతుల రుణమాఫీలో వేల కోట్ల రూపాయలు రుణమాఫీ జమ చేయడం జరిగిందని , ఇంకా రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ నిధులను వారి అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు. అదే విధంగా 2 లక్షలు కన్నా పైన రుణాలు తీసుకున్న వారికి కూడా ప్రణాళిక ప్రకారం ఎవరెవరికి ఎప్పుడు రుణమాఫీ నిధులు జమ చేయాలో ముందే తెలియజేస్తామని మంత్రి తెలిపారు. పంటల భీమా, రైతు భరోసా సైతం తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం, ఇందిరమ్మ ఆరు గ్యారెంటీ లతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ తోటలకు మంచి డిమాండ్ ఉందని, జిల్లాలో ఈ సంవత్సరం ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయాలనీ , అయిల్ పాం పంట వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని, అంతర పంటలు సాగు చేసుకుని లాభం పొందవచ్చు అని, ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ సైతం ఇస్తుందని మంత్రి తెలిపారు. బ్యాంకు తప్పులను సరిచేసి 4 లక్షల మందికి ఈ నెలాకరు వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. రైతుల ను అభివృద్ధి లోకి తీసుకురావడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల, తాండూరు, పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు కాలె యాదయ్య, బి మనోహర్ రెడ్డి, టి.రాంమోహన్ రెడ్డి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు. మర్పల్లి ఏఎంసి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పై. మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జి మల్లేశ్ యాదవ్, పాలకవర్గ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ చైర్మన్ ప్రమాణస్వీకారం విజయవంతం









–ప్రమాణ స్వీకారానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్

**గద్వాల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 18:**

జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌక్ దగ్గర శుక్రవారం రోజున గద్వాల జిల్లా గ్రంధాలయ చైర్మన్ ప్రమాణస్వీకరానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు కావడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ ఆధ్వర్యంలో నీలి శ్రీనివాస్ గ్రంధాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ప్రమాణస్వీకారం కంటే ముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మంత్రి పొన్నం ప్రభాకర్,మాజీ జడ్పీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మరియుఅలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎ,సంపత్ కుమార్ మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి విగ్ర ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం ప్రమాణ స్వీకారంలో పాల్గొని మంత్రి.మరియు మాజీ ఎమ్మెల్యేసంపత్ కుమార్.మాజీ జడ్పీ చైర్మన్ సరిత వారంతా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఓన్లీ ఓసీలకు మాత్రమే పదవులు ఇస్తున్నాడని ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి హాయంలో ప్రతి కులంలో పదవులు పొందాలి ప్రతి కులంలో బహుజన బిడ్డలు ముందుకు రావాలి ఎదగాలి అనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు గతపదిఏళ్ల పరిపాలనలో బీసీ బిడ్డలకు ఎక్కడైనా గాని పదవులు ఇచ్చినట్టు లేదు.కానీ నడిగడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో బీసీ వాల్మీకి బోయ నీలి శ్రీనివాస్ కి గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించడం జరిగింది.ప్రతి కులంలో ప్రతి ఒక్కరు ఎదగాలి అన్నటువంటి సంకల్పంతో కులానికి ఒకరిని ఆయా సంస్థలలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నియమించడం జరుగుతుంది.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఏవైతే హామీ ఇచ్చినమో అవి అని కూడా ఒకటి బై ఒకటి నెరవేరుస్తూ వస్తూ ఉన్నాం.మహిళలకు ఉచిత ప్రయాణం.500 కే గ్యాస్ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పినట్టుగానే చేయడం జరిగింది. మేము చెప్పింది రుణమాఫీ లక్షల లోపు అన్నాము రెండు లక్షల పైన ఉన్నవారు మాకు ఇంకా మాకు కాలేదు అంటున్నారు.మేము అనేది రెండు లక్షల లోపు అన్న మాట వాస్తవమే ఆ మాట ఎప్పుడు కూడా మేము తప్పడం లేదు కానీ కొందరికి వారి యొక్క ఆధార్ కార్డు ఇతర కొన్ని సమస్యల వల్ల రుణమాఫీ కొందరు కాయలేవు అన మాట వాస్తవం కానీ ఎవరికైతే రుణమాఫీ కాలేదు అలాంటి వారందరూ కూడా ఎంపీడీవో ఆఫీస్ లో మళ్లీ అప్లికేషన్ పెట్టుకొని అయ్యే విధంగా చేసుకోవాలని తెలియపరచడం జరిగింది.రైతులందరూ కూడా ఆ ధైర్య పడవలసిన అవసరం లేదు ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది అది కొద్దిగా లేట్ అయినప్పటికిని కచ్చితంగా నెరవేరుస్తుంది అని మాట్లాడడం జరిగింది.అనంతరం నీలి శ్రీనివాసుని గ్రంథాలయ చైర్మన్ గా చేయడం గల కారణమేమిటంటే విద్య వ్యవస్థల్లో గద్వాల జిల్లాలో వెనకబడి ఉన్న జిల్లాగా ఉన్నది కాబట్టి అటు వ్యవస్థను ముందుకు కొనసాగిస్తాడు అన్నటువంటి నమ్మకముతో నీలి శ్రీనివాసులు నియమించడం జరిగింది. గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్ ప్రమాణం చేసిన అనంతరంమాట్లాడుతూ, నా మీద నమ్మకముతో అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఛత్తీస్గడ్ ఇన్చార్జి ఎస్ఏ సంపత్ కుమార్. మరియు గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరిత వారి ఆధ్వర్యంలో నాకు గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడంతో ఎంతో సంతోషంగా ఉంది వారు నామీద ఏ నమ్మకముతో ఈపదవిని నాకు అప్ప చెప్పినారో ఆ పదవిని వారి ఊహించిన దాని కంటే నేను ఎక్కువ చేసి చూపిస్తానని వారి నమ్మకాన్ని మమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానని మాట్లాడడం జరిగింది.నా ప్రమాణ స్వీకారానికి వచ్చినటువంటి మంత్రికి నాయకులకు,కార్యకర్తలకు బంధుమిత్రులు అందరూ కలిసి నా ప్రమాణ స్వీకరాన్ని విజయవంతంగా చేసినందుకు మీఅందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మాట్లాడడం జరిగింది.

# విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ అందజేసిన: చైర్మన్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

అచ్చంపేట పట్టణంలోని ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూల్లో శుక్రవారం విద్యార్థుల యొక్క ప్రతిభను క్రీడల పట్ల విద్యార్థులకు ఉన్న అసప్తిని గమనించి ఆ పాఠశాల చైర్మన్ సీఎం రెడ్డి విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ అందజేసి ప్రోత్సహించడం జరిగింది. అనంతరం స్కూల్ చైర్మన్ సీఎం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థులకు చేయూతనిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట నల్లమల్ల ప్రాంతాన్ని దేశ విదేశాల్లో పేరు మారు మ్రోగే విధంగా క్రీడల్లో ఆ స్థాయికి విద్యార్థులు చేరుకోవాలని ఆయన



అభిలాషించారు .ఈ కార్యక్రమంలో చైర్మన్ సీఎం రెడ్డి కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్ వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్ సైదులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

–ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 18**

శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏడుగురి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటుగా వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి,వారి వెంట చంద్ర గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్,గొర్రె వెంకట్ రెడ్డి, మన్సూర్,నాగేశ్వరరావు,సంతోష్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**నర్సాపూర్ఎవెల్దుర్తి (ప్రజాజ్యోతి)**



కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం ఎలుక పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం...మండల పరిధిలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన కానికే శంకర్ (22) ఇంట్లో పినతల్లి దుర్గమ్మతో సంసార విషయంలో గొడవపడి మనస్థాపానికి గురైన శంకర్ జీవితం మీద విరక్తి చెంది గురువారం మధ్య రాత్రి 11 గంటల సమయానికి ఇంట్లో నుండి వెళ్లి గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఇట్టి విషయం పై సాయ్మెల్ల శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

## దీపావళి సందర్బంగా షిప్మెంట్లపై డీహెచ్ఎల్ డిస్కౌంట్లు

**ముషీరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :**




దీపావళి పండుగ సందర్భంగా ఇంటర్నేషనల్ ఎక్స్ ప్రెస్ సర్వీస్ ల్లో గ్లోబల్ లీడర్ అయిన డీహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ అంతర్జాతీయ, డొమెస్టిక్ అవుట్ బాండ్ షిప్మెంట్లపై డిస్కౌంట్లను అందిస్తుందని డీహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ జునేజా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ 02 వరకు ఉన్న ఈ పరిమిత కాలం ఆఫర్, కస్టమర్లు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వారి ప్రియమైనవారితో పండుగ శుభాకాంక్షలు, బహుమతులను పంపించడానికి సహాయ పడుతుందన్నారు. అంతర్జాతీయ షిప్మెంట్లపై 50 శాతం, భారత్ లో డొమెస్టిక్ షిప్మెంట్లపై కూడా 40 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తుందన్నారు. డెలివరీలు మరింత ఖచ్చితంగా ఉండేలా చూసుకోవడానికి కస్టమర్లు గోగ్రీన్ ప్లస్ సర్వీస్ ను ఉపయోగించుకునే అవకాశం కల్పించామని తెలిపారు.

# విద్యార్థులతో సందడి చేసిన ప్రముఖ సినీతారలు




**ముషీరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :**

ప్రముఖ సినీతార కార్తీక్ ఆర్యన్ నటించిన చిత్రం 'భూల్ భూలయ్యా-3' ప్రమోషన్‌లలో భాగంగా శుక్రవారం డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌ని సందర్శించారు. ఈ నేపథ్యంలో స్కూల్ క్యాంపస్‌లో సినిమా తారలతో ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్లను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్, ఎడిఫై వరల్డ్ స్కూల్ డైరెక్టర్ ఏకే.అగర్వాల్‌తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి కార్తీక్ ఆర్యన్(రూహ్ బాబా క్యారెక్టర్‌గా)కు స్వాగతం పలికారు. స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా డైరెక్టర్ ఏకే.అగర్వాల్‌తో కలిసి కార్తిక్ ఆర్యన్, విద్యాబాలన్‌లు ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్లు సంజయ్ అగర్వాల్, గర్వ్ అగర్వాల్ ఏట్రియం ఆర్ట్ గ్యాలరీలో సందర్శనకు అతిథులను ఆహ్వానించారు. ఇందులో భాగంగా అతిథులను సన్మానించగా, ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన శాస్త్రీయ, పాశ్చాత్య నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్‌లో సినీ నటీ నటులు సైతం డ్యాన్స్ స్టెప్స్ వేసి సందడి చేశారు. ఈ సెషన్‌లో భాగంగా పోస్టర్‌లను విడుదల చేసి, విద్యార్థులకు టీ-షర్టులపై సంతకాలు చేసి చిత్ర బృందం సందడి చేసింది.

# కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మున మక్కీని

**ముషీరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :**

KARDA™ CONSTRUCTIONS BUILDERS & DEVELOPERS

కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మున మక్కీని ని సభ్యుల ఆమోదానికి లోబడి డైరెక్టర్స్ బోర్డు ఆధ్వర్యంలో నియమించినట్లు కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్, ఫాల్కన్ పీక్ ఫండ్(సీఈఐసీ) లిమిటెడ్ ఇతర పెట్టుబడిదారులలో కలిసి కేబీసీ గ్లోబల్ లిమిటెడ్(గతంలో కర్దా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్) రూ.99.50 కోట్లు కన్వర్టిబుల్ ప్రిఫరెన్షియల్ వారెంట్ల జారీకి ఆమోదం తెలిపిందన్నారు. కంపెనీ డైరెక్టర్స్ బోర్డు ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించిన సమావేశంలో మొత్తం 45.23 కోట్ల వారెంట్లను నాన్ ప్రమోటర్లకు ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన వారెంట్‌లకు రూ. 2.20(వారెంట్‌కు రూ. 1.20 ప్రీమియంతో సహా) చొప్పున మొత్తం రూ. 99.50 కోట్లు ఆమోదం తెలిపిందన్నారు. ప్రతి వారెంట్ ఒక్కొక్కటి పూర్తిగా రూ.1 ఫేస్ వాల్యూ కలిగిన ఈక్విటీ షేర్‌గా మార్చి చెల్లించబడిందన్నారు. ఈక్విటీ ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయం రుణ చెల్లింపు కోసం ఉపయోగించ బడుతుందన్నారు. దీని కోసం కంపెనీ ఆధ్వర్యంలో మరో సమావేశం నవంబర్ 15న నిర్వహించనున్నట్లు చెప్పారు.

# రైతుల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం









- భారత దేశం లో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాది
- రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర
- ప్రజలు ఆర్డర్ వేస్తే మేము పనులు చేయడానికి సిద్ధం
- మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం
- స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,

**మోమిన్ పేట్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)**

రైతుల అభివృద్ధి డే ప్రభుత్వ ధ్యేయమని భారతదేశంలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు మండల కేంద్రంలో ని మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (AMC) పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి .మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శౌచాలయాలు , ప్రారంభించారు అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ప్రధాన రహదారి నుండి ర్యాలీ గా వస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర వసతి గృహాన్ని ప్రారంభించారు. నూతన బస్టాండ్ వద్ద గజమాలతో స్వాగతం పలికిన నాయకులు, అభిమానులు. మర్పల్లి మండల కేంద్రంలో ఓపెన్ టాప్ జీప్ లో భారీ ర్యాలీగా మార్కెట్ యార్డుకు చేరుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మర్పల్లి AMC చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వై. మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జి మల్లేశ్ యాదవ్, దుర్గం చెరువు డైరెక్టర్ బంటు వెంకటేశం మరియు పాలకవర్గ సభ్యులు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం జరిగిన సభలో సభాపతి ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ ..మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.చైర్మన్ గారి నాయకత్వం లోని పాలకవర్గం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.గత ఎన్నికల ప్రచారంలో నేను గ్రామ గ్రామం తిరుగుతూ ఇచ్చిన హామీలను అన్ని అమలు చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు పరుస్తుందన్నారు.గత ప్రభుత్వం కుప్పలు తెప్పలుగా అప్పులు చేసింద ని ఏ సంక్షేమ కార్యక్రమం చేద్దామన్నా అప్పులు, వడ్డీలే అడ్డంపడ్తున్నాయన్నారు. అప్పు ల కుప్పగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనీ ముఖ్యమంత్రి గారు, మంత్రులు కష్టపడుతున్నరని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు.వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు నేను ఇచ్చిన హామీలను ప్రతి గడపకు చేరుస్తానని మాట ఇస్తున్నాని హామీ ఇచ్చారు . కళ్యాణ లక్ష్మి, శాదిముబరక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న , తాండూరు, పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు , బి మనోహర్ రెడ్డి, టి.రాంమోహన్ రెడ్డి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా SP నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, మోమిన్ పెట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ అన్నసీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు.పాల్గొన్నారు.

# కాలకృత్యాలకని వెళ్ళిన వ్యక్తి మృతి

- చెరువులో లభ్యమైన మృతదేహం

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**



కాలకృత్యాలకని వెళ్లిన వ్యక్తి మృతదేహమై లభించిన ఘటన రామచంద్రపురం గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన బ్యాగరీ గణేష్ (45) బుధవారం ఉదయం కాలకృత్యాలకని భార్య నర్సమ్మకు చెప్పి ఇంట్లో నుండి వెళ్లాడు.చీకటి కావస్తున్న ఇంటికి రాకపోవడంతో నరసమ్మ కుటుంబ సభ్యులతో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదు.గురువారం సాయంత్రం సమయంలో రామచంద్రపురం గ్రామ శివారులో గల పెద్ద చెరువులో గణేష్ మృతదేహమై లభ్యమయింది.నీటిలో పడి ఈత రాకపోవడం వలన మృతి చెందాడని తెలిపారు.భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై బి.లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత








-గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరిట బూసేకరణలో దౌర్జన్యం

-ప్రాజెక్టుల పేరిట పేదవాల్ల ఆస్తులు లాక్కున్నరు

-మీరు తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేఖంగా మీరే మాట్లాడుతున్నరు

-మంచి వాగ్దాటి ఉంటే ఏది మాట్లాడినా నిజమైపోదు

-నిజాలు ఏదోఒకరోజు ఇలా బయటకొస్తాయి

-నష్టపోయిన ప్రతీ పేద కుటుంబాన్ని మా ప్రభుత్వం ఆదుకుంటంది

-ఇందులో రాజకీయాలు చేయాల్సిన పనిలేదు

-వైద్యారోగ్యమంత్రి దామోదర రాజనర్సింహ

**అందోలు, అక్టోబరు18 (ప్రజాజ్యోతి):**
పర్యావరణ పరిరక్షణ కొరకు పార్టీలకు అతీతంగా దేశ ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి అని మంత్రి దామోదర అన్నారు. శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి దామోదర మాట్లాడుతూ నదులు, చెరువులు, కుంటలు, కాలువలు, అడవుల పరిరక్షణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో బాగంగా నగరంలోని మూసీ నదీ పరివాహక ప్రాంతాన్ని ఆక్రమణల నుండి కాపాడడానికి హైడ్రా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో హైదరాబాదు సురక్షిత నగరంగా విరాజిల్లాలనే ఉద్దేశంతో ప్రస్తుతం ఈ చర్యలు చేపట్టినట్లు ఇందులో ఏ రాజకీయ కోణం లేదని తెలిపారు. మూసీ నది విషయంలో పర్యావరణ పరిరక్షణ కోసం మా ప్రభుత్వం చేపట్టే చర్యలద్వారా ఏ ఒక్క పేదవానికి అన్యాయం జరగనియ్యం. సుమారు పదివేల కుటుంబాలకు పునరావాసం కల్పించాలి ఆ బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది అని హామీ ఇచ్చారు. ప్రతీ బాదిత కుటుంబానికి అండగా ఉంటాం. రాత్రికి రాత్రే డెవలప్మెంట్ సాద్యపడదు. అభివృద్ధికి అవసరమైన ప్రణాళికా ప్రాజెక్టుతో ముందుకు సాగుతున్నాం. అభివృద్ధి నిరంతర ప్రక్రియ. గత ప్రభుత్వంలో లాగా చట్టాలను పాతర వేయం. గత ప్రభుత్వంలో బూసేకరణ చట్టాలకు గౌరవం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ప్రజలు పోరాడి గెలిచినరు. గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేఖంగా వారే ప్రధాన ప్రతిపక్షం ఉండి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. మంచి వాగ్దాటి ఉంటే ఏది మాట్లాడినా నిజమైపోదు నిజాలు ఏదోఒకరోజు ఇలా బయటకొస్తాయి అని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టుల పేరిట పేద ప్రజల భూములు లాక్కొని నష్టపరిహారం చెల్లించలేదని ఎద్దేవా చేసారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నదీపరక్షణలో బాగంగా నష్టపోయే ప్రతీ పేద కుటుంబాన్ని ఆదుకుంటం, పునరావాసం కల్పిస్తం, అది మా ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రకృతిని కాపాడుటలో అందరూ బాద్యత వహించాలని, ఆరోజు నిర్ణయాలు తిసుకున్నవారే ఈ రోజు రాజకీయాలు చేయడం సబబుకాదని మంత్రి హితవు పలికారు.

# డిఎస్సి 2024 నూతన ఉపాధ్యాయులకు సమావేశం: ఎంఈఓ ఎన్.శ్రీనివాస్




**సిర్గాపూర్ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని నూతనంగా విధుల్లో చేరిన డిఎస్సి-2024 ఉపాధ్యాయులు 24 మందికి ఉపాధ్యాయులకు ఎంఈఓ నాగారం శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఎంఈఓ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ... నూతన ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు సలహాలు ఈవిదంగా సమయ పాలన విధిగా పాఠశాల సమాయాని హాజరు కావాలి. ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా పిల్లల హాజరు నమోదు చేసి ఎం.డి.ఎం నమోదు ను మెస్సేజ్ ప్రతి రోజూ మధ్యాహ్నానికి చెరవేయాలి. ఎఫ్.ఆర్ఎస్ నందు గ్రాంట్స్ పొందుటకు కెనరా బ్యాంకు నందు సంయుక్త అకౌంట్లో హెచ్ఎంగా స్పెసిమెన్ బ్యాంకు మేనేజర్కు సమర్పించాలి. అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ అకౌంట్ లు ఎస్బిఐ సిర్గాపూర్ నందు ఉన్నాయి, అందులో కూడా హెచ్ఎంగా స్పెసిమెన్ సమర్పించాలి. యుడిఐఎస్ఈ ం నందు పిల్లల ఎన్రోల్ మెంట్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలి. అందులోనే పిల్లల, ఉపాద్యాయుల, పాఠశాల సౌకర్యాల, నోట్ బుక్స్, ఉచిత పుస్తకాల వివరాలు నమోదు చేయాలి. ఎండిఎం, ప్రశస్త యాప్ లను అప్ డేట్ చేయాలి. నూతన ఉపాద్యాయులు గా వేతనం పొందుటకు ట్రెజరీ ఐడి నంబర్, మరియు సీపీఎస్ కొరకు పిఆర్ఏఎన్ నంబర్ తొందరగా అప్లై చేసుకుని తెచ్చుకోవాలి. సెలవులు నూతన ఉపాధ్యాయులకు ఎన్ని ఉంటాయి, ఎలా వాడుకోవాలో తెలియ జేశారు. ఉత్సాహంగా పనిచేసి, పిల్లల విద్యా ప్రగతి కోసం ప్రయత్నం చేయాలని సూచనలు చేశారు. మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ అన్ని విషయాలను కూలంకషంగా నూతన ఉపాధ్యాయులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంజుల దేశ్ పాండే వాసర్ కాంప్లెక్స్ హెచ్ఎం, చౌకి వెంకటేశం కద్పల్ కాంప్లెక్స్ హెచ్ఎం, స్వప్న ఎంఐఎస్, సిఆర్పిలు ప్రకాష్, శివ కుమార్ స్వామి, క్రాంతి, డేటా ఎంట్రీ రవీందర్ పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు వ్యక్తి మృతి

**యాచారం, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):**




ఘోర రోడ్డు ప్రమాదం ఓ వ్యక్తిని బలి తీసుకుంది. రహదారిలోని మూలమలుపు వద్ద సూచికలు లేకపోవడంతో రోడ్డు ప్రమాదం నిండు ప్రాణాన్ని మృత్యువుగా కబళించింది. నందివనపర్తి అనుబంధ గ్రామమైన పిల్లిపల్లి వద్ద శుక్రవారం ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. మృతుని సోదరుడు పసుపులేటి వెంకట్ రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తన తమ్ముడు తుపాకుల మల్లయ్య (33) వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో మల్లయ్య మధ్యాహ్నం దాదాపు 2 గంటల సమయంలో రేషన్ సామాగ్రి కోసం బైక్ (టీఎస్ 07 కేడీ 8268) పై వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో పిల్లిపల్లి గ్రామానికి చేరుకోగానే అదే సమయంలో ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు (టీఎస్ 07 యూజి 0688) నిర్లక్ష్యంగా నడుపుతూ బైకును ఢీ కొట్టింది. దీంతో మల్లయ్య తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారని పేర్కొన్నారు. ఫిర్యాదు దారుని వివరాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## పీకేఎల్ సీజన్-11లో తెలుగు టైటాన్స్ శుభారంభం

-తొలి మ్యాచ్‌లో సూపర్ టెన్ తో అదరగొట్టిన పవన్ సెహ్రావత్



**ముషీరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :**
సొంత అభిమానుల సమక్షంలో ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన తెలుగు టైటాన్స్ ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ ను ఘన విజయంతో ఆరంభించింది. కెప్టెన్ పవన్ సెహ్రావత్(13 పాయింట్లు) రైడింగ్‌లో సూపర్ టెన్, డిఫెండర్ క్రిషన్ ధుల్(6) హైఫైవ్ సాధించడంతో శుక్రవారం జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్ లో 37-29తో బెంగళూరు బుల్స్‌ను ఓడించింది. జట్టును ముందుండి నడిపించిన పవన్ సెహ్రావత్ ప్రొ కబడ్డీ లీగ్ లో 1200 రైడ్ పాయింట్ల మైలురాయి చేరుకున్నాడు. బెంగళూరు జట్టులో డిఫెండర్ సురేందర్ దహల్ ఐదు, రైడర్ జతిన్ నాలుగు పాయింట్లతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. స్టార్ రైడర్ కెప్టెన్ పర్దీప్ నర్వాల్(3) నిరాశ పరిచాడు. ఈ మ్యాచ్ లో టైటాన్స్ ప్రత్యర్థిని రెండుసార్లు ఆలౌట్ చేయగా బుల్స్ ఒకసారి ఆలౌట్ చేసింది. కాగా, టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి బాలీవుడ్ నటులు కార్తీక్ ఆర్యన్, విద్యా బాలన్ హాజరై సందడి చేశారు.

# స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన



కల్హే ర్ 18 అక్టోబర్ ప్రజా జ్యోతి.
సంగారెడ్డి లోని కల్హే ర్ మండలం లో
స్వచ్ఛత పరిశుభ్రతపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని కల్హేర్ మండలం మిర్జాపేట పంచాయతీ కార్యదర్శి రాకేశ్ రెడ్డి అన్నారు. శు క్రవారం గ్రామంలో పర్యటించి శుభ్రత పై అవగహన చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే కచ్చితంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తడి చెత్త, పొడి వేరుగా వేగయ్యగలరు.

## ఘనంగా బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

**-జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శశి పాల్**



చేవెళ్ల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):
చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి కోనపురం శశిపాల్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు బాల్క సుమన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శశి పాల్ మాట్లాడుతూ... సుమన్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, కొంపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

**-బిజెపి నేత తొడుపునూరి వెంకటేశం**



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :
బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విశేష స్పందన వస్తుందని బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తోడుపునూరి వెంకటేశం అన్నారు.
మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు శుక్రవారంసిద్దిపేట పట్టణంలో శివాజీనగర్, భారత్ నగర్, ఎన్సాన్ పల్లి రోడ్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. యువత, మహిళలు పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ మూడవ సారి అధికారం రావడం, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షులు వెంకట్ పుల్లూరి, లక్కరసు కృష్ణ , బోదాసు కనకరాజు, తాటోజీ వేణు తదితరులు పాల్గొన్నారు.

# జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో గౌసేపాక్ జెండా పండుగ



హుస్నాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ పట్టణంలోని జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గౌసేపాక్ రహమతుల్లా లే అబ్దుల్ ఖాదిర్ జీలాని - (గౌసుల్- ఆజమ్-దస్తగీర్, బడే పీర్, గౌసుస్-సఖ్లైన్) గ్యార్మి షరీఫ్ జెండా పండుగ ను శుక్రవారం నిర్వహించినట్లు జామా మసీద్ కమిటీ అధ్యక్షులు ఎండి బాషుమియా, ప్రధాన కార్యదర్శి ఎండి హసబ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌసేపాక్ తన తల్లి గర్భంలో ఉండగానే ముస్లిం పవిత్ర ఖురాన్ షరీఫ్ ను కంఠస్తం చేసిన మహనీయులు అన్నారు. సూఫీ మార్గాన్ని ప్రపంచ దేశాలకు విస్తరింపచేశారని తెలిపారు. పేదలతో, వితంతు మహిళలతో, ప్రేమ భావంతో మెలగాలని, ఆడపిల్లలకు మంచి విద్యను అందించాలని తద్వారా కుటుంబ వ్యవస్థ బాగుంటుందని, అల్లాహ్ తాల చూపిన మార్గంలో ఐదు పూటల నమాజులు చదవాలని జకాత్ చెల్లించాలని, ఉపవాసం ఆచరించాలని, హజ్ యాత్ర నిర్వహించాలని వారు



చేసిన భోధనలను స్మరించుకోవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం వారి పేరుమీద జెండా పండుగ నిర్వహణలో భాగంగా జామా మజీద్ హుస్నాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతేహా నిర్వహించి 600 ల మందికి అన్నదానం (దావత్) నిర్వహించామని తెలిపారు. గౌసేపాక్ జెండాను భక్తిశ్రద్ధలతో జామా మసీదు నుండి ఆలంగీర్ మజీద్ వరకు తీసుకుని వెళ్లి గౌసేపాక్ జెండా గద్దె వద్ద జెండాను ప్రతిష్టించామన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్, వికాస్ కాలేజ్ అధినేత యండి సాజిద్, ఎండి దస్తగిరి, ఎండి అఫ్జల్, యండి షబ్బీర్, ఎండి అక్బర్, ఎండి ఫసి, ఎండి కమల్ సాబ్, యండి అఫ్సర్, ఎండి ఫసియుద్దీన్, ఎండి అఫ్జల్ పాషా, ఎండి సర్దార్, అతిక్, షఫీక్, ఎండి తాజ్ పాషా, ఎండి ముంతాజ్, ఎండి రఫీ, ఎండి ఆరిఫ్, ఎండి అఫ్జల్ పాషా, రూహుల్ ఆమిన్, మొహమ్మద్ హుస్సేన్, ఎండి షబ్బీర్, యండి అంజాద్ పాషా, యండి సాజిద్, అజీజ్, ఎండి ఫయాజ్, సయ్యద్ ఇంతియాజ్, ఎండి అష్రఫ్, ఎండి అల్తాఫ్, ఎండి సోహెల్, ఎండి మాహేర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురి అయితే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

**-అడిషనల్ ఎస్పీ సిహెచ్. రామేశ్వర్**



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 18:
విద్యార్థులు మహిళలు వేధింపులకు గురి అయితే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని అడిషనల్ ఎస్పీ సిహెచ్. రామేశ్వరరావు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ మెడికల్ కళాశాలలో మహిళల రక్షణ మరియు ఆంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సిహెచ్. రామేశ్వర్ మాట్లాడుతూ వేధింపులకు గురి అయిన వారు నేరుగా షీ టీమ్ ను సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలను



గోప్యంగా ఉంచి అకతాఇల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అత్యవసర పరిస్థితిలో డయల్ 100 ఉపయోగించుకోవాలని అలాగే సైబర్ క్రైమ్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లా షీ టీం ఇన్చార్జి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ సమాజంలో మహిళలు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు గురి అవుతున్నారని జాగ్రత్తగా ఉండాలి తప్ప అధైర్య పడవద్దని, వేధింపులకు పాల్పడిన వారు వివరాలను తప్పకుండా పోలీసులకు తెలపాలని అన్నారు. ప్రత్యేకంగా ప్రధాన కూడళ్లలో,చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం లు పనిచేస్తున్నాయని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలిపాలని.అనంతరం భరోసా కేంద్రం కో -ఆర్డినేటర్ శ్రీలత భరోసా సేవలు చట్టం గురించి వివరించారు.సఖి కేంద్రం అడ్మిన్ సునీత సఖి కేంద్రం సేవలు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గౌసియా మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు,షీ టీం సభ్యులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులను సన్మానించిన కౌన్సిలర్

కొడంగల్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :
కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో గల మూడవ వార్డు పాత కోడంగల్ ప్రాథమిక పాఠశాలకు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులు విధులకు హాజరుకావడంతో స్థానిక మూడో వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నికైనందుకుచాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతామని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రమాదేవి, శివ , శీను, బొజ్జ నాయక్ , మరియు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఆరేపల్లి పెద్దమ్మ గుడి లో చోరీ

రాయపోల్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి



పెద్దమ్మ ఆలయంలోని గర్భగుడి తాళాలు పగలగొట్టి పెద్దమ్మ, పెద్దిరాజు రాతి విగ్రహాలతో పాటు ఆమ్ప్లిఫైర్ మైక్ సెట్ ను చోరీ చేసిన సంఘటన రాయపోల్ ఆరేపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో ముంగిస్ పల్లి రోడ్డు మార్గంలో పెద్దమ్మ ఆలయాన్ని నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించుకున్నారు. ఆ ఆలయం సేవకులుగా అదే గ్రామానికి చెందిన కాశమైన అండమ్మ యాదయ్య దంపతులను నియమించారు. గురువారం సాయంత్రం ఆలయంలో పనులు ముగించుకొని ఆలయానికి భద్రంగా తాళం వేసి ఇంటికి వచ్చారు. ప్రతిరోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం 5:00 గంటల సమయంలో ఆలయాన్ని శుభ్రం చేయడానికి అండమ్మ వెళ్ళింది. ఆలయం బయట శుభ్రం చేసి లోపల శుభ్రం చేసి భక్తి పాటలు





పెట్టడానికి మైక్ సెట్ పెడదామని లోపలికి వెళ్లి చూడగా గర్భగుడి తాళాలు పగలగొట్టి పెద్దమ్మ, పెద్దిరాజు రాతి విగ్రహాలతో పాటు, ఆమ్ప్లిఫైర్ మైక్ సెట్ దొంగలించారు. సుమారు వాటి విలువ రూ .31 వేలు ఉంటుంది. వెంటనే సమాచారం గ్రామస్తులకు ముదిరాజ్ ఫోన్ ద్వారా సమాచారం అందించగా అందరూ వెళ్లి చూసేసరికి ఆలయంలో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఇట్టి సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణంరాజు తెలిపారు.

# ఫర్టిలైజర్ లో నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలి



-రాయపోల్ వ్యవసాయ అధికారి నరేష్

రాయపోల్ అక్టోబర్ 18 ప్రజాజ్యోతి

రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులను మాత్రమే ఫర్టిలైజర్ దుకాణ యజమానులు విక్రయించాలని రాయపోల్ వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు



తీసుకుంటామన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో రైతులు విత్తనాలు కానీ ఎరువులు కానీ కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయాలు జరిపితే ఉపేక్షించేది లేదన్నారు. విత్తనాలు, పురుగుల మందులు, ఎరువుల స్టాక్ రిజిస్టర్ విధిగా నిర్వహించాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రైతులకు విక్రయించినట్లయితే అటువంటి ఫర్టిలైజర్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఫెర్టిలైజర్ దుకాణాలు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఫర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడ్డ వారికే నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

-కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

పార్టీలో కష్టపడ్డ వారికి మాత్రమే పదవులు ఇవ్వాలని, లేకుంటే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇస్తే ఊరుకోబోమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పది నెలలు అయినా ఇంకా సిద్దిపేటకు నామినేటెడ్ పదవులు రాకపోవడానికి కారణం ఐక్యత లేకపోవడమే అన్నారు. పార్టీ కోసం ఏండ్ల తరబడి పని చేస్తున్న సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందనే ధీమా వ్యక్తం చేశారు. కొత్తగా పార్టీలో చేరి వారు పదవులు ఆడగటం సమంజసం కాదన్నారు. పార్టీ అధిష్టానం సీనియర్ నాయకులతో చర్చించి నామినేటెడ్ పదవులు ఇస్తే బాగుంటుందన్నారు. హైడ్రా విషయంలో బీఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు. హైడ్రా హైదరాబాద్ తో పాటు సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల కు రావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక




మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో అవినీతి జరిగిందని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి రాజిరెడ్డి, ఎద్దురాజ్ యాదవ్, కోటగిరి ఎల్లవ్వ, తొండేగల రజనీ, సన, మార్క చంద్రశేఖర్, నాయిని సురేందర్, ఉప్పెన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల నూతన ఏఈగా శ్రీనివాసరావు పదవి బాధ్యతలు స్వీకరణ



రాయపోల్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి

ప్రభుత్వ ఉద్యోగ బదిలీలలో భాగంగా రాయపోల్ విద్యుత్ శాఖ ఏఈ గా శ్రీనివాసరావు పదవి బాధ్యతలు శుక్రవారం మండల కేంద్రం సబ్ స్టేషన్ కార్యాలయంలో చేపట్టారు. గతంలో తొగుట మండలం ఏఈఈ గా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు బదిలీపై రాయపోల్ మండలం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తూ నాణ్యమైన విద్యుత్ రైతులకు, గృహ వినియోదారులకు అందించేందుకు కృషి చేద్దామని ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ వినియోదారులు, ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రక్తదానం శిబిరం

చేర్యాల ప్రజాజ్యోతి :

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా చేర్యాల పోలీసు శాఖ సహకారంతో వివేకానంద టీచర్స్ అసోసియేషన్ రక్తదాన్ సేవ ఆధ్వర్యంలో చేర్యాల పోలీసుస్టేషన్ ఆవరణలో ఆదివారం ఉదయం 10 గంటలకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు ముందుకు రావలసిందిగా నిర్వాహకులు బాల భాస్కర్, నితీశ్, వెంకటేశ్వర్లు, సిద్దారెడ్డి, అమరెందర్ రెడ్డి కోరారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి కి ఘన సన్మానం



హుస్నాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):

సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కేడం లింగమూర్తిని టీజీ ఆర్టిసి హుస్నాబాద్ డిపో పరిధి విశ్రాంతి ఉద్యోగ సంఘం తరపున శుక్రవారం పట్టణ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బత్తిని సాయిలు గౌడ్, అధ్యక్షులు ముప్పిడి రాజిరెడ్డి, కార్యదర్శి ఎండి అఫ్జల్, కోశాధికారి బండి శంకర్, సహా కార్యదర్శి రాజయ్య, కార్యవర్గ సభ్యులు సదానందం, లక్ష్మా రెడ్డి, వెంకటయ్య, రాములు, పూదరి మల్లేశం, పూదరి కనుకయ్య, బిఎస్ గౌడ్, కనుకయ్య, లింగారెడ్డి, తిరుమల్ రావు, విశ్రాంతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.